# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 95, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) మంగళవారం -24 - జూన్ - 2025

### అమెరికా భీకర దాడులు...
## ఇరాన్ అధ్యక్షుడితో మాట్లాడిన ప్రధాని మోదీ



ఇరాన్ అణుస్థావరాలపై అమెరికా దాడులు

పశ్చిమాసియాలో పెరిగిపోతున్న ఉద్రిక్తతలు

చర్చలు, దౌత్య మార్గాల్లో శాంతిని పునరుద్ధరించాలన్న ప్రధాని మోదీ

### పహల్గామ్ దాడి పాకిస్థానీయుల పనే..
## ఎన్ఐఏ దర్యాప్తులో కీలక పురోగతి



దాడికి పాల్పడ్డ ముగ్గురు ఉగ్రవాదులు లష్కరే సభ్యులుగా గుర్తింపు

పహల్గామ్ లో వారికి ఆశ్రయమిచ్చిన ఇద్దరి అరెస్ట్

### ఏఐతో అమెజాన్‌లో భారీ మార్పులు..
## ఉద్యోగులకు సీఈఓ హెచ్చరిక

2లో




అమెజాన్‌లో ఏఐ వినియోగంపై సీఈఓ యాండీ జాస్సీ సంచలన అంతర్గత ప్రకటన

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల ఉద్యోగుల సంఖ్య తగ్గుతుందని వెల్లడి

రాబోయే కొన్నేళ్లలో కార్పొరేట్ ఉద్యోగుల కోత తప్పదని స్పష్టీకరణ

### బీజేపీ సభ్యత్వంలో కొత్త మైలురాయి...
# 14 కోట్లు దాటిన సంఖ్య

- 14 కోట్ల మార్కును దాటిన బీజేపీ ప్రాథమిక సభ్యుల సంఖ్య
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ వెల్లడి
- గతేడాది అక్టోబర్ 16న ప్రధాని మోదీ తొలి క్రియాశీలక సభ్యుడిగా చేరిక
- బూత్ స్థాయి కార్యకలాపాల వల్లే ఈ ఘనత సాధ్యమైందన్న సంతోష్




న్యూఢిల్లీ : భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మరో కీలక మైలురాయిని అధిగమించింది. పార్టీ ప్రాథమిక సభ్యుల సంఖ్య 14 కోట్లు దాటినట్లు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ ప్రకటించారు. ఈ ఘనత సాధించడం వెనుక బూత్ స్థాయి కార్యకర్తల మిగతా..2లో

### స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్
# 2047 లక్ష్యంగా పెట్టుకున్నాం

- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు... అదే రోజున ఆటోడ్రైవర్లకు ఆర్థికసాయం: సీఎం చంద్రబాబు
- అమరావతిలో కూటమి ప్రభుత్వ కార్యక్రమం సుపరిపాలనలో తొలి అడుగు
- హాజరైన సీఎం చంద్రబాబు
- స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047 లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడి
- గత వైసీపీ ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని విమర్శ

## ఏడాది పాలన పూర్తి




అమరావతి: డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలో ఉంటే రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందో ఏడాది కాలంలోనే చేసి చూపించామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అమరావతిలో కూటమి ప్రభుత్వం 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఊహించిన దానికంటే ఎక్కువగానే పనులు చేశామని, స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన అనుభవంతో, ప్రతిసారీ సమర్థవంతమైన, సుపరిపాలన అందించానని గుర్తుచేశారు.



వివరాలు 2లో..

గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రానికి తీవ్ర నష్టం

ముఖ్యమంత్రి చంద్రబాబు గత వైసీపీ ప్రభుత్వ విధానాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వారి అసమర్థ పాలన వల్ల రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, పెట్టుబడిదారుల్లో విశ్వాసం దెబ్బతిన్నదని ఆరోపించారు. మూడు రాజధానుల ప్రతిపాదనతో రాష్ట్ర ప్రగతి ఆగిపోయిందని, ఈ 'మూడు ముక్కలాట'తో రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని, వైసీపీ హయాంలో నిధులు పక్కదారి పట్టి దుర్వినియోగం అయ్యాయని విమర్శించారు.

## బీజేపీని ఢీకొనే దమ్ము
# మా పార్టీకి మాత్రమే ఉంది

హామీల అమలులో కూటమి సర్కార్ విఫలమైందన్న షర్మిల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడేది కాంగ్రెస్ పార్టీయేనని వ్యాఖ్య

రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం పూర్తి కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్న షర్మిల




అమరావతి: కూటమి ప్రభుత్వంపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆమె ఆరోపించారు. తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు, మిగతా..2లో

### కేసీఆర్, కేటీఆర్ కనుసన్నల్లోనే
## ఫోన్ ట్యాపింగ్ జరిగింది
### టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్




- గత ప్రభుత్వ పెద్దల ఆదేశాలతోనే ఫోన్ల ట్యాపింగ్ అని మహేశ్ గౌడ్ ఆరోపణ
- ట్యాపింగ్ బాధితుల జాబితా బయటపెట్టాలని వ్యాఖ్యలు
- దోషులు ఎంతటివారైనా జైలుకు పంపడం ఖాయం



### జూలై 1 నుంచి ఈ వాహనాలకు
## పెట్రోలు, డీజిల్ బంద్

ఢిల్లీలో కాలం చెల్లిన వాహనాలకు ఇంధన సరఫరా నిలిపివేత

జూలై 1 నుంచి అమల్లోకి రానున్న కొత్త నిబంధన

10 ఏళ్లు దాటిన డీజిల్, 15 ఏళ్లు దాటిన పెట్రోల్ వాహనాలకు వర్తింపు

# 2047కి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ.. ఇదీ మా 'విజన్'

- తెలంగాణ రైజింగ్ పాలసీ డాక్యుమెంట్ రూపకల్పనకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం
- డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆవిష్కరణ
- రూపకల్పన, ప్రణాళికల తయారీకి జాతీయ, అంతర్జాతీయ నిపుణులతో త్వరలో అడ్వైజరీ కమిటీ ఏర్పాటు
- నాలెడ్జ్ పార్ట్‌నర్లుగా నీతి అయోగ్, ఇండియన్ స్కూల్ అఫ్ బిజినెస్
- విజన్ రూపకల్పనలో అన్ని ప్రభుత్వ శాఖలకు భాగస్వామ్యం
- ఆర్ఆర్ఆర్ దక్షిణ అలైన్‌మెంట్‌కు ఓకే
- 'బనకచర్ల'పై చట్టపరంగా, న్యాయపరంగా పోరాటం చేయాలని తీర్మానించిన మంత్రివర్గం
- కాళేశ్వరం కమిషన్‌కు అప్పటి కేబినెట్ భేటీల మినిట్స్ ఇవ్వాలని నిర్ణయం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సుదీర్ఘ భేటీ







హైదరాబాద్: 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ పాలసీ' డాక్యుమెంట్‌ను రూపొందించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహ అవతరణ దినోత్సవం సందర్భంగా ఈ విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించాలని నిర్ణయించింది. ఈ మేరకు విజన్ రూపకల్పన, ప్రణాళికల తయారీకి వివిధ రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రముఖులు, నిపుణులతో అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేయనుంది. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు ఈ విజన్ డాక్యుమెంట్‌లో ఉండనున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం మధ్యాహ్నం 3.40 గంటల నుంచి రాత్రి 9.20 గంటల వరకు సచివాలయంలో సమావేశమైన రాష్ట్ర కేబినెట్.. పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకుంది. అనంతరం రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.

### మహిళలు, రైతులు, యువత సంక్షేమానికి ప్రాధాన్యం

విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో అన్ని శాఖలు, అన్ని విభాగాలు భాగస్వామ్యం పంచుకునేలా చూడాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఆశిస్తున్న వృద్ధి లక్ష్యంగా ఎంచుకునే కార్యక్రమాలు, చేపట్టాల్సిన కార్యాచరణను విజన్ డాక్యుమెంట్‌లో పొందుపరుస్తారు. విజన్ డాక్యుమెంట్ తయారీకి నీతి అయోగ్‌తో పాటు, ఇండియన్ స్కూల్ అఫ్ బిజినెస్ వంటి సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి నాలెడ్జ్ పార్టనర్లుగా వ్యవహరిస్తాయి. కేంద్రం ప్రకటించిన వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా అన్ని రంగాల్లో సుస్థిర సమ్మిళిత అభివృద్ధి, రాష్ట్రంలో మౌలిక సదుపాయాల వృద్ధితో పాటు మహిళలు, రైతులు, యువకుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు పదో వంతు సంపదను అందించే రాష్ట్రంగా తెలంగాణ వృద్ధి సాధించాలనే భారీ లక్ష్యంతో ఈ విజన్‌కు రూపకల్పన చేయాలని అధికారులకు కేబినెట్ దిశా నిర్దేశం చేసింది.

### రైతుల సమక్షంలో సంబరాలు

రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది వానాకాలం పంటలకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసాను విజయవంతంగా, రికార్డు వేగంతో అందించింది. సీఎం రేవంత్‌రెడ్డి రైతు నేస్తం కార్యక్రమంలో ఇచ్చిన మాట ప్రకారం 9 రోజుల్లో రూ.9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసింది. మిగిలిన రూ.400 కోట్లను మంగళవారం జమ చేయనుంది. కోటీ 49 లక్షల ఎకరాలకు ఈ సాయాన్ని పంపిణీ చేసింది. అతి తక్కువ వ్యవధిలో రాష్ట్రంలోని దాదాపు 71 లక్షల మంది రైతులకు రైతు భరోసా సాయం అందించింది. ఈ ఘనత సాధించిన శుభ సందర్భాన్ని రైతుల సమక్షంలోనే ఉత్సవంగా జరుపుకోవాలని కేబినెట్ నిర్ణయించింది.

### సచివాలయం ఎదురుగా రాజీవ్ విగ్రహం వద్ద..

మంగళవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద 2 వేల మంది రైతులతో 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించనుంది. సీఎం రేవంత్‌తో పాటు మంత్రివర్గం ఈ కార్యక్రమంలో పాల్గొననుంది. ఇక అన్ని జిల్లాల్లో రైతు వేదికలతో పాటు మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున ర్యాలీలు, సంబరాలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సంబరాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని ఆదేశించింది. మిగతా..2లో

# మొదటి నుంచి పార్టీలో ఉన్న కార్యకర్తలకు విలువ లేదా...!

ఆ నియోజకవర్గంలో ఏమి జరుగుతోంది...?

రోజు రోజుకు దిగజారుతున్న తెలుగుదేశం పార్టీ పరిస్థితి..

టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు వైసీపీ నాయకులకు తొత్తుగా మారారని ఆరోపణ

నియోజవర్గం పార్టీ పరిస్థితిపై అది నాయకత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలుగు తమ్ముళ్లు విన్నపం

త్రిపురాంతకం, మండలం రిపోర్టర్ - గుత్తా చిన్న మూర్తయ్య (శుభోదయం న్యూస్): జిల్లాలో తెలుగుదేశం పార్టీ పరిస్థితి యర్రగొండపాలెం నియోజకవర్గంలో రోజురోజుకు దిగజారి పోతోంది. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టించిన ఆ నియోజకవర్గంలో మాత్రం ఇప్పటివరకు కూడా జెండా ఎగరలేని పరిస్థితిలో ఉంది. ఎందుకు... అనే ప్రశ్న నియోజకవర్గంలోనే ఉన్న తెలుగు తమ్ముళ్లకు అర్థం కాని పరిస్థితిలో ఆ నియోజకవర్గం ఉంది. జిల్లాలో అత్యంత వెనకబడిన నియోజకవర్గం అయినప్పటికీ రాజకీయంగా ఆ నియోజకవర్గం తెలుగుదేశం జెండా ఎగరనీ పరిస్థితిలో ఉంది. ఇప్పటివరకు నాలుగు సార్లు ఎన్నికలు జరిగితే ఒక్కసారి కూడా గెలవకపోవడం కార్యకర్తల్లో నిరుత్సాహం ఏర్పడింది. అసలు కారణం ఏమిటి ఓడిపోవడానికి నాయకత్వం లోపమా వైఎస్ఆర్సిపి పార్టీకి కొమ్ము కాస్తూ అధికారం వచ్చినప్పుడు ఆ పార్టీకి అమ్ముడుపోయే నాయకులు ఉండడమా అనేది కార్యకర్తలలో ఇప్పటికి కూడా తెలుసుకోలేకపోతున్నారు. నియోజకవర్గంలో ప్రస్తుతం ఉన్న నాయకుడు ఒంటెద్దు పోకడలతో పోవడం వల్ల పార్టీ కూడా మరోసారి ఓటమి చూడటం తప్పని పరిస్థితి. నియోజకవర్గంలో ఉన్న నాయకుడు కూటమి ప్రభుత్వం వచ్చి కూడా సంవత్సరం పూర్తి చేసిన సందర్భంలో ఇప్పటికి కూడా వైసిపి నాయకులకు పనులు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఐదు మండలాల్లో ఉన్న ప్రస్తుతం మండల పార్టీ అధ్యక్షులు వైఎస్ఆర్సిపి పార్టీకి కొమ్ముకాస్తున్నారని డబ్బులకు పనిచేస్తున్నారని ఆరోపణలు గుప్పిస్తున్నారు కార్యకర్తలు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఒక మండలం పార్టీ అధ్యక్షుడు వైకాపా నాయకులకి పనులు చేస్తూ వారికి అండదండలు అందిస్తున్నారని తెలుగు తమ్ముళ్లు ఆరోపిస్తున్నారు. త్రిపురాంతకం మండలంలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు వైఎస్ఆర్ సీపీకి మద్దతిస్తూ పార్టీని తాకట్టు పెట్టినట్టు మండలంలో కార్యకర్తలు వాపోతున్నారు. ఇతను మండలంలోని కార్యకర్తను పట్టించుకోపోవడం వాళ్లకు వ్యతిరేకంగా వైకాపా వారికి పనులు చేయడం కార్యకర్తలు ఇబ్బందులకు గురి చేయడం నియోజకవర్గం లోని ఒక నాయకున్ని అండదండలు తీసుకొని వైకాపా నాయకులకు పనిచేయడం కార్యకర్తలు జీర్ణించుకకో లేకపోతున్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఈ కార్యకర్తలు కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. కార్యకర్తల సమస్యలు నాయకులు బాధలు పట్టించుకోకుండా ఉంటే రాబోయే రోజులలో పంచాయతీ ఎలక్షన్స్ లో భారీ మూల్యం తప్పదని పార్టీ కార్యకర్తలు వాపోతున్నారు

## . ఏర్పేడు చేరుకున్న యార్లగడ్డ అభిమానుల పాదయాత్ర



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : గోవిందుని మొక్కులు చెల్లించుకునేందుకు యార్లగడ్డ అభిమానులు చేపట్టిన తిరుమల పాదయాత్ర సోమవారం మధ్యాహ్నానికి రేణిగుంట సమీపంలోని ఏర్పేడుకు చేరుకుంది. గన్నవరం నియోజకవర్గం నుంచి యార్లగడ్డ వెంకట్రావు ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే కాలినడకన తిరుపతి వచ్చి మొక్కులు చెల్లించుకుంటామని యార్లగడ్డ అభిమానులు ఎన్నికల ముందు శ్రీవారికి మొక్కుకున్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం వెంకట్రావు 37 వేల ఓట్ల పైచిలుకు భారీ మెజార్టీతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. దీంతో వెంకట్రావ్ అభిమానులు శ్రీవారికి ముడుపులు చెల్లించుకునేందుకు గత ఏడాదికాలంగా ప్రయత్నిస్తూ ఉన్నా ఏదొక అవాంతరం ఎదురవటంతో వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈనెల తొమ్మిదో తేదీ నూతక్కి సునీల్ ఆధ్వర్యంలో ఏడుగురు సభ్యుల బృందం విజయవాడ బెంజ్ సర్కిల్ వద్ద గల వినాయకుడి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం పాదయాత్ర గా తిరుమలకు బయలుదేరారు. గత 15 రోజుల్లో రోజుకు సగటున 26 కిలోమీటర్లు చొప్పున నడుస్తూ 400 కిలోమీటర్లు పూర్తి చేసుకుని సోమవారం మధ్యాహ్నానికి వీరి పాదయాత్ర ఏర్పేడుకు చేరుకుంది. మంగళవారం సాయంత్రం అలిపిరి చేరుకొని మెట్లమార్గంలో బుధవారం ఉదయానికి తిరుమల చేరుకుంటారు. 26 వ తేదీ స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. యార్లగడ్డ అభిమానులు కూచిపూడి కిషోర్, మాదల నానీబాబు, చిగురుపాటి సుమంత్, పరుచూరి నరేష్, చింతమనేని శ్రీకృష్ణ, నూకల సందీప్ లు పాదయాత్రలో పాల్గొన్నారు.

## సింగన్నగూడెం గ్రామంలో సీనియర్ టి.డి.పి. నేత......

పల్లగాని సూర్యనారాయణకు ఘనంగా నివాళులర్పించిన ప్రజా ప్రతినిధులు, టి.డి.పి. నాయకులు



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, రంగన్నగూడెం శివారు సింగన్నగూడెం గ్రామ ప్రముఖులు, సీనియర్ టి.డి.పి. నేత పల్లగాని సూర్యనారాయణ 101 సంవత్సరాల వయస్సులో ఇటీవల వృద్ధాప్యంతో మరణించటం జరిగింది. సింగన్నగూడెం గ్రామంలో ఈరోజు ఉదయం ఆయన పెద్ద కర్మను ప్రజా ప్రతినిధులు టీడీపీ నాయకులు సమక్షంలో ఆయన కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ బెజవాడ వెంకట కృష్ణారావు, గ్రామ టి.డి.పి. నాయకులు కసుకుర్తి అర్జునరావు, పల్లగాని వీరాంజనేయులు, సగ్గుర్తి కాశి విశ్వేశ్వరరావు, కసుకుర్తి వేణు బాబు తదితరులు సూర్యనారాయణ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు సింగన్న గూడెం నుండి మాట్లాడుతూ 1940 ప్రాంతంలోనే సూర్యనారాయణ నూజివీడు మెట్ట ప్రాంతంలో భారీగా తాటాకును సేకరించి కృష్ణా డెల్టా ఉయ్యూరు ప్రాంతంలో డెల్టా గ్రామాలలో తాటాకు వ్యాపారం చేసి ఎంతో పేరు గడించారని, ఉమ్మడి కృష్ణాజిల్లాలోని నూజివీడు అప్పటి శాసనసభ్యులు, మాజీ మంత్రి ఎం.ఆర్. అప్పారావు శిష్యునిగా, తెలుగుదేశం పార్టీ ఏర్పడిన తరువాత అప్పటి నూజివీడు శాసనసభ్యులు కోటగిరి హనుమంతరావు శిష్యునిగా ఉంటూ డీలిమిటేషన్ తరువాత 2009 నుంచి 2024 ఎన్నికల వరకు గన్నవరం నియోజకవర్గంలో క్రియాశీలకంగా ఉంటూ సింగన్నగూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, గ్రామాభివృద్ధికి విశేషంగా కృషి చేశారన్నారు. తొమ్మిది మంది కుమారులు, ఒక కుమార్తెను కలిగి అతిపెద్ద తెలుగుదేశం పార్టీ కుటుంబంగా వున్న సూర్యనారాయణ కుటుంబంలో ఆయన భార్య పల్లగాని సీతారావమ్మ 20 సం.లు పంచాయితీ పాలకవర్గ సభ్యురాలుగా, 20 సం.లు సింగన్నగూడెం పాలకేంద్రం పాలకవర్గ సభ్యురాలుగా పనిచేశారని, ఆయన కుమారుడు పల్లగాని వెంకట నాగేశ్వరరావు గతంలో పంచాయితీ ఉప సర్పంచ్ గా పనిచేశారని, ప్రస్తుతం ఆయన మనుమడు, యువనాయకుడు పల్లగాని వీరాంజనేయులు తెలుగుదేశం పార్టీ బూత్లలెవెల్ ఏజంటుగా ఉంటూ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు విజయానికి విశేషంగా కృషి చేయటం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి. నాయకులు అక్కినేని ధర్మరాజు, మరీదు తిరుపతిరావు, బత్తిన గంగాధరరావు, బత్తుల నాగభూషణం, కొట్టే శ్రీనివాసరావు, పామర్తి రాంబాబు, బెజవాడ ఏసు బాబు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ ఎక్కిన గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది...



నియోజకవర్గ రిపోర్టర్ - శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామవార్డ్ సచివాలయాల సిబ్బంది ఆర్డీవో కార్యాలయం వద్దనుండి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ..రికార్డ్ అసిస్టెంట్ స్థాయి ఉద్యోగులకు గెజిటెడ్ ఉద్యోగ స్థాయి నిబంధనల, ప్రమోషన్ లేకుండాబదిలీల, వార్డు నుంచి మరో వార్డుకు బదిలీలకు అవకాశం కల్పించాలంటూ మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు.

# వైసీపీ యువత పోరు కార్యక్రమం....



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): ఈరోజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా యువత పోరాటానికి పిలుపునిచ్చిన సందర్భంలో, కడపలో వైయస్సార్ సీపీ యువత ఆధ్వర్యంలో శక్తివంతమైన ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ రవీంద్రనాథ్ రెడ్డి నాయకత్వంలో మరియు రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి సారథ్యంలో, కడప పార్టీ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు మద్దతుగా కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిపెస్టోలో చెప్పిన విధంగా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన, విద్యా దీవెన కింద ఇవ్వాల్సిన బకాయిలు, మెడికల్ కాలేజ్ లు ప్రైవేటీకరణ పై, నిరుద్యోగ యువతకు రూ. 3,000 భృతి చెల్లించాలని జిల్లా కలెక్టర్ ఆఫీసులో డిఆర్ఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ షఫీ యువజన విభాగ జిల్లా అధ్యక్షులు ఆదిత్య , జిల్లా వాలంటరీ విభాగ అధ్యక్షులు నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి, జిల్లా విభజన విభాగ నాయకులు పార్టీ నాయకులు కార్యకర్తలు, విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని పోరాటానికి తమ మద్దతు ప్రకటించారు.

## పోరుమామిళ్ల మండల సమగ్ర అభివృద్ధి కోసం సిపిఐ లక్ష్యం



బద్వేల్ నియోజకవర్గం - రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): నిరంతరం ప్రజాసమస్యలేయంగా ఉద్యమమే ఊపిరిగా సిపిఐ 10 వ మండల మహాసభ లో పాలక ప్రభుత్వాలపై మండిపడ్డ సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మండిపాటు..ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పోరుమామిళ్ల పట్టణంలోని స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభించి అనంతరం సిపిఐ అరుణ పతాకాన్ని ఎగరవేసి మండల సమావేశం ప్రారంభించడం జరిగింది అనంతరం సంపాదన సృష్టించే శ్రమజీవులను విశ్రమించిన ఏ ప్రభుత్వాలు మనుగడ సాగించలేవని ప్రజా రజక పరిపాలన అందించే పాలకులకు అండగా కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని ఈ దేశంలో సిపిఐ పురుడు పోసుకొని 100 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన పార్టీ మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో రవికుమార్ అధ్యక్షతన పదవ మండల మహాసభ ప్రారంభానికి సూచికంగా పార్టీ జిల్లా కార్యదర్శి అరుణ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ పాలకులు మారుతున్న ప్రజల తలరాతలు మారడం లేదని నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో సరైనటువంటి రోడ్లు నీళ్లు కరెంటు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని అందుకే మండల సమగ్ర అభివృద్ధి కోసం ఈ కూటమి ప్రభుత్వం విధులు కేటాయించాలని గ్రామీణ ప్రాంతాల లో నెలకొని ఉన్న సమస్యలపై ప్రతి పార్టీ సభ్యుడు ఉద్యమించి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఆయన కోరారు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి శాఖ నుండి జాతీయ స్థాయి వరకు మహాసభలు జరుగుతాయి ఈ మహాసభలు భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుని పోరాటాలకు సన్నద్ధం కావాలని ఆయన కోరారు రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం రెండు ఎకరాల ప్రభుత్వ భూమి ఇస్తామని చెప్పినప్పటికీ దాని యొక్క విధి విధానాలు పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురాలేదని ఈ నియోజకవర్గంలో అధికభాగం 100 ఎకరాల ప్రభుత్వ భూములు అధికార పార్టీ అన్యాయులు అనుభవిస్తున్నారు తప్ప ఏ ఒక్క పేదవాడికి గాని వ్యవసాయ కూలి గాని దళితులకు గాని భూములు ఇచ్చిన దాఖలాలు లేవని మండలంలో కొన్ని గ్రామాలలో పట్టాలు ఇచ్చి కూడా లబ్ధిదారులకు చూపించండి పరిస్థితి ఉందని %జూ%అందుకే గ్రామీణ ప్రాంతాల లో నివసించే ప్రతి పేదవాడికి అన్ని సౌకర్యాలు దక్కేంతవరకు అవిశ్రాంత పోరాటం సిపిఐ చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, కార్యవర్గ సభ్యులు, పివి రమణ, కోడూరు కేశవ,బాలు, పివి రమణ, సఫా, పేరయ్య, చెన్నయ్య, ఫిరోజ్, నాగరాజ్, ప్రసాద్, సునీల్,నాగేశం, ఇమ్మానియేల్, అధిక సంఖ్యలో మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరు పాల్గొన్నారు.

# జిల్లా సహాయ మలేరియా అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కె. సత్యనారాయణ.



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): జిల్లా సహాయ మలేరియా అధికారిగా పూర్తి బాధ్యతలను స్వీకరించిన కె.సత్యనారాయణ.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం సాధారణ బదలీపై నంద్యాల జిల్లాకు రావడం జరిగిందని తెలిపారు. నంద్యాల జిల్లాలో జిల్లా సహాయ మలేరియా అధికారిగా బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సలహాలు, సూచనలు పాటిస్తూ.. శాఖా పరంగా, జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు, అధికార కార్యక్రమాలను మీడియా ద్వారా మరింత విస్తృతం చేస్తామన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది మరియు డి ఎం హెచ్ ఓ వెంకటరమణ నూతన జిల్లా సహాయ మలేరియా అధికారికి అభినందనలు తెలియజేశారు.

# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి - సిపిఎం




గుంతకల్లు ప్రతినిధి - పల్లెరామాంజనేయులు, జూన్ 24 (శుభోదయం న్యూస్): మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు సోమవారం కార్మికుల నిరోధక సమ్మెకు గుంతకల్ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ గత 15 రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా 15వేల మంది మున్సిపల్ ఇంజనీరింగ్ మంచినీటి సరఫరా, వీధి దీపాలు, పార్కులు, టౌన్ ప్లానింగ్ పలు విభాగాలలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రధానంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం 29 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వాల నుండి వచ్చే అన్ని సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో ఎటువంటి ఆంక్షలు లేకుండా కార్మికుల కుటుంబాలకు వర్తింప చేయాలి, ఇంజనీరింగ్ కార్మికులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింప చేయాలి, ఏదైనా ప్రమాదం జరిగి కార్మికులు మరణిస్తే వారి కుటుంబానికి ఎక్స్ గ్రేషియా. ఇన్సూరెన్స్ వర్తింప చేయాలి, ఇంజనీరింగ్ విభాగాల పని చేసే కార్మికులను పర్మినెంట్ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు అలాగే ఇంజనీరింగ్ కార్మికులు అంటే మున్సిపాలిటీకి వెన్నుముక లాంటివారు అటువంటి వారి సమస్యలు పరిష్కరించలేక పోతున్నారంటే ఈ ప్రభుత్వ పాలన తీరు ఎంత చేతకాని పనితీరు కనిపిస్తుంది.. వెంటనే మున్సిపల్ శాఖ మంత్రి మరియు రాష్ట్ర




ముఖ్యమంత్రి మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులను రాష్ట్ర పట్టణ ప్రజలను ఇబ్బంది పెట్టకుండా ఇప్పటికైనా మున్సిపాలిటీ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ మరియు ప్రజా సంఘాలు మున్సిపాలిటీ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు ప్రత్యక్షంగా ఈ ఉద్యమంలో పాల్గొంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సురేంద్రబాబు. పట్టణ కమిటీ సభ్యులు ఎస్కే. ఎం. బాషా, షాష, చంద్రశేఖర్, రాము నాయక్, ఖాదర్, వంశీ, మక్బూల్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ దేశానికి చేసిన సేవలు మరువలేనివి - బిజెపి



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 24 (శుభోదయం న్యూస్) : డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ దేశానికి చేసిన సేవలు మరో లేను అని బిజెపి నాయకు లు కొనియాడారు సోమవారం పట్టణ బిజెపి ఆధ్వర్యంలో 72వ బలిదాన్ దివాస్ కార్యక్రమం ఇల్లూరు భవన్లో నిర్వహించడం జరిగింది ఖండిత భారతదేశపు అఖండత్వం కోసం బలిదానం చేసిన మొట్టమొదటి దేశభక్తుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ భారతీయ జనసంఘ పార్టీ వ్యవస్థాపకులు 1901 జులై ఆరవ తేదీన కలకత్తాలో అసుతోస్ ముఖర్జీ, రాణి జంగ్మయ దేవి పుణ్య దంపతులకు జన్మించారు శ్యాం ప్రసాద్ ముఖర్జీ 1924 లో హైకోర్టు న్యాయమవ్యాధిగా తన వృత్తిని మొదలుపెట్టారు 1937 లో జరిగిన ఎన్నికలలో శాసనసభకు ఎన్నికయ్యారు పరిశ్రమల మంత్రిగా ఉన్న సమయములో చిత్తరంజన్ రైలింజన్ కర్మాగారం, సేంద్రియ ఎరువుల కర్మాగారం, హిందుస్థాన్ ఎరోనాటిక్ లిమిటెడ్ అనే మూడు భారీ పరిశ్రమలు ఏర్పాటు చేశారు జవరాలు హార్లాల్ నెహ్రూ నాయకత్వంలో భారతదేశం ముక్కలైతుంటే ఒకే దేశం ఒకే జెండా కె రాజ్యాంగం అన్నా నిదానంగా భారతదేశం భూభాగమంత అఖండ భారతదేశం గా ఉండాలని ఈయన అనేక ఉద్యమాలు చేశారు రాజ్యాంగంలో కాశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పిస్తూ 370 వా అధికరణ చేర్చబడింది అధికరణను వ్యతిరేకిస్తూ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఒకే జెండా ఒకే రాజ్యాంగం ఉండాలని వారి సంకల్పం ఈనాడు నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో 370 వ అధికరణం తొలగించి వారికి ఘనమైన నివాళులు అర్పించారు వారు కన్నా కలలు వారి ఆశయాలను ఈనాడు నరేంద్ర మోడీ ప్రభుత్వం వారి ఆశలను కొనసాగిస్తూ పరిపాలన కొనసాగిస్తుంది శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను యువతరం కొనసాగించాలి వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు వారి అడుగుజాడల్లో నడుచుకోవాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పట్టణ అధ్యక్షుడు వడ్డే రమేష్ జిల్లా ఉపాధ్యక్షుడు కొలిమి రామాంజనేయులు జిల్లా ప్రధాన కార్యదర్శి సింగంశెట్టి విశ్వనాథ్ ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జిఎం మహేష్ పట్టణ ఉపాధ్యక్షుడు నారాయణరెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాసులు శ్రీరాములు జి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కుతుకుల వ్యాధి నీలి వ్యాధి నాలుక నివారణపై రివ్యూ మీటింగ్



నెల్లూరు జిల్లా ప్రతినిధి - శ్రీనివాసులు శుభోదయం న్యూస్ :సైదాపురం మండల కేంద్రంలోని వెటర్ని హాస్పిటల్ నందు నెల్లూరు జిల్లా ఉపసంచాలకులు డాక్టర్ నాగమణి ఆధ్వర్యంలో సైదాపురం మండలంలో ఈ హెచ్ఐ లకు, డాక్టర్లకు, పారా స్టాఫ్ కు,కురివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ మీటింగ్ లో కుతుకుల వ్యాధి (నీలి నాలుక) అనేది ఒక వైరల్ వ్యాధి, ఇది గొర్రెలు, పశువులు మరియు ఇతర రుమినెంట్ జంతువులను ప్రభావితం చేస్తుంది. ఇది మిడ్జ్లు (కీటకాలు) కాటు వేయడం ద్వారా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి సోకిన జంతువుల నాలుక నీలిరంగులోకి మారడం వల్ల ఈ వ్యాధికి నీలి నాలుక అని పేరు వచ్చింది. డాక్టర్ నాగమణి తెలిపారు. వ్యాధి లక్షణాలు: నాలుక నీలి రంగులోకి మారడం. జ్వరం.నోటిలో పుండ్లు. నోటి నుండి లాలాజలం కారడం. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. గొర్రెలు మరియు పశువులలో కాళ్ళలో వాపు.బలహీనత మరియు బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు. అదేవిధంగా కీటకాల ద్వారా వ్యాపిస్తుంది, ముఖ్యంగా మిడ్జ్లు. జంతువు నుండి జంతువుకు నేరుగా అంటువ్యాధి కాదు.వేడి మరియు తేమ ఉన్న వాతావరణంలో వ్యాప్తి చెందుతుందని తెలిపారు.. వాటి నివారణకు పలు సూచనలు సలహాలు ఇస్తూ కీటకాల నుండి జంతువులను రక్షించడం, వ్యాధి సోకిన జంతువులను వేరు చేయడం, ఆహారం మరియు నీటిని పరిశుభ్రంగా ఉంచడం, వ్యాక్సినేషన్ టయానికి వేయించడం మంచిది వైరస్ వ్యాధి కాబట్టి, దీనికి నిర్దిష్ట చికిత్స లేదు. యాంటీబయాటిక్స్ వాడటం ద్వారా ద్వితీయ బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు. నోటి పుండ్లను పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో శుభ్రం చేయవచ్చు. నీలి నాలుక వ్యాధి తీవ్రమైనది మరియు గొర్రెల మందలలో పెద్ద ఎత్తున నష్టాన్ని కలిగిస్తుంది. కాబట్టి, పైన పేర్కొన్న నివారణ చర్యలు తీసుకోవడం చాలా మంచిదని డాక్టర్ పి సుధీర్, గిద్దలూరు వెటర్ని హాస్పిటల్ డాక్టర్ సుదర్శన రావు తదితరులు పాల్గొన్నారు.

# మా బడి నుండి పిల్లలను తరలించవద్దు అంటున్న విద్యా కమిటీ ఛైర్మన్ - అంకారావు



నెల్లూరు జిల్లా ప్రతినిధి - శ్రీనివాసులు (శుభోదయం న్యూస్): సైదాపురం మండల కేంద్రంలోని ఎస్ టి కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలను తర లించవద్దని విద్యార్థుల తల్లిదండ్రులు పలుమార్లు ఆందోళన చేశారు. ఈసందర్భంగా స్కూల్ కమిటీ ఛైర్మన్ అంకారావు మాట్లాడారు. సైదాపురం మండలంలో మైనింగ్ ఉధృతంగా సాగుతున్న వైనంలో ట్రాన్స్పోర్ట్ ఎక్కువగా జరుగుతున్న తరుణంలో పిల్లల తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలకు పంపించాలంటేనే భయాందోళనకు గురవుతున్నారని స్కూల్ కమిటీ ఛైర్మన్ తెలిపారు 500 నిర్వాసిత కుటుంబాలకు సంబంధిం చి పిల్లల చదువు కోసం ప్రత్యేకంగా ఇక్కడ పాఠశాల ఏర్పాటు చేశారని తెలిపారు. అప్పట్నుంచి పిల్లలు ఇదే పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ వస్తున్నారని చెప్పారు. నేడు మోడల్ స్కూల్ పేరుతో ఈ పాఠశాల విద్యార్థులను ఒక కిలోమీటర్ నుండి ఆఫ్ కిలోమీటర్ వరకు తరలించేందుకు చర్యలు తీసుకోవడం తగదన్నారు. చిన్న పిల్లలు అంత దూరం వెళ్లడానికి ఇబ్బందులు పడతారన్నారు. సైదాపురం మండలంలో మైనింగ్ ఉధృతంగా సాగుతున్నటువంటి అధికంగా ట్రాన్స్పోర్ట్ జరుగుతూ వాహనాలు అధిక సంఖ్యలో తిరగడం వలన పిల్లలు రాకపోకులకు రోడ్డు క్రాస్ దాటి వెళ్లాల్సి ఉంటుందని తెలిపా రు. వర్షాకాలంలో చాలా ఇబ్బం దులు ఎదురవుతాయన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సైదాపురం లోని ఎస్టీ కాలనీలో పాఠశాలను తరలించకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# జన సంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



నెల్లూరు జిల్లా ప్రతినిధి - శ్రీనివాసులు శుభోదయం న్యూస్: సైదాపురం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయం నందు బిజెపి మండలం నాయకులు, అందరూ కలిసి అఖండ భరతావని కోసం ప్రాణాలర్పించిన భారతమాత ముద్దుబిడ్డ జన సంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి, సందర్భంగా సైదాపురం మండల అధ్యక్షులు సూరపాక సరసమ్మ మండల ప్రతినిధి ఆములూరు పోలయ్య బిజెపి మండల ఇన్చార్జి పసుపుల నరసయ్య, అధ్యక్షతన ఘనంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.

## మండలంలో భూ సమస్యలను పరిష్కరించండి - సిపిఐ



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): శ్రీకాళహస్తి మండలంలో ఉన్నటువంటి భూ సమస్యలను పరిష్కరించాలని స్థానిక తహసీల్దారు జనార్ధన్ రాజుకి సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు, సిపిఐ నాయకులు మించల శివకుమార్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి రూరల్ మండలంలో ఉన్నటువంటి అమ్మపాలెం, చుక్కలనిడిగల్లు ఎస్టీ కాలనీ, కెపి మీట్ట సుబ్బానాయుడు కండిగ, తొండమనాడు భగత్ సింగ్ కాలనీ, ముచ్చివోలు తదితర గ్రామాలలో ఇంటి స్థలాలు లేక ఒకే ఇంటిలో మూడు కుటుంబాల జీవనం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలపై కావస్తున్న ఈనాటికీ ఉండేందుకు సొంత ఇల్లు లేదని అన్నారు,ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి పై గ్రామాల భూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి. రాజయ్య ఎం సుబ్రహ్మణ్యం మాసారపు నరసింహారావు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రికి ముక్కంటి తీర్థ ప్రసాదాలు అందజేసిన రంగినేని, నాగమల్లి దుర్గాప్రసాద్



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్నాయుడును సోమవారం టీడీపీ నాయకులు శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగినేని చెంచయ్యానాయుడు, టిడిపి యువ నేత మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్ విజయవాడలోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్రమంత్రిని ఘనగా సత్కరించి ముక్కంటి తీర్థప్రసాదాలను అందజేశారు. నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రితో చర్చించారు.

# ఆదర్శ పాఠశాలకు రోడ్డు వేయండి : మొలక బాల రామాంజనేయులు




గుంతకల్లు ప్రతినిధి జూన్ 24 (శుభోదయం న్యూస్): వజ్రకరూరులో ఉన్న ఆదర్శ పాఠశాలకు సరైన రోడ్డు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని బాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలక బాల రామాంజనేయులు కోరారు ఈ మేరకు సోమవారం డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రాన్ని ఆయన అందజేశారు.

## యోగాలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు



గుంతకల్లు ప్రతినిధి – పల్లె రామాంజనేయులు జూన్ 24 (శుభోదయం న్యూస్) : యోగ డే లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ మోహన్ సోమవారం తన కార్యాలయంలో ప్రశంస పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో సిటీ మిషన్ మేనేజర్, కమిటీ ఆర్గనైజర్ సురేఖ, నాగవల్లి సంధ్య సమైక్య రిసార్ట్స్ పర్సన్ జింకల సరస్వతి పాల్గొన్నారు.

# దోమల నియంత్రణకు ఫోకల్ స్ప్రేయింగ్



తనకల్లు, మండలం రిపోర్టర్ – రవీంద్ర (శుభోదయం న్యూస్): కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం క వైద్యాధికారి లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సి జి ప్రాజెక్ట్ నందుగల గిరిజన గురుకుల స్కూల్ నందు ఫోకల్ స్ప్రేయింగ్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమము నందు మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ (తూర్పు ) రామాంజనేయులు సూపర్వైజర్ మహబూబ్ భాష పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతము వర్షాభావ పరిస్థితుల వలన మలేరియా డెంగ్యూ మరియు చికెన్ గునియా వ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందే



అవకాశం ఉండడంవల్ల దోమలు వృద్ధి చెందకుండా మరియు దోమకాటుకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా దోమతెరలు వాడాలని శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించాలని పరిసరాల యందు లార్వాను గుర్తించి నిర్మూలించాలని రాత్రి వేళలు యందు దోమల నియంత్రణకు కాయిల్స్ గాని లిక్విడ్స్ గాని ఉపయోగించుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ మేరీ,హెల్త్ అసిస్టెంట్స్ ముసల్ రెడ్డి మోహన్ రెడ్డి, దేశే నాయక్, ఎం ఎల్ హెచ్ పి ఆయేషా సచివాలయం ఎ ఎన్ ఎం పద్మావతి,మరియు ఆశా కార్యకర్తలు శివమ్మ అమరావతి, ముత్యాలమ్మ, పాల్గొన్నారు.

# తనకల్లు తహసీల్దార్ గా సయ్యద్ షాబుదిన్



తనకల్లు, మండల రిపోర్టర్ – రవీంద్ర (శుభోదయం న్యూస్): తనకల్లు తహసీల్దార్ గా సయ్యద్ షాబుద్దీన్ సోమవారం భాద్యతలు స్వీకరించినారు. ఇతను బదిలీపై బుక్కపట్నం నుండి వచ్చినారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తానని ఆయన అన్నారు.

# మొక్కుబడిగా బల్లికురవ మండల సర్వసభ్య సమావేశం

### గంటన్నరలో ముగిసిన సమావేశం




బల్లికురవ, శుభోదయం న్యూస్: మూడు నెలలకు ఒక్కసారి ఎంతో ప్రతిష్టాత్మకంగా జరగాల్సిన సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా ముగించారు. సోమవారం బల్లికురవ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు ఉదయం 10 గంటలకు సభకు హాజరు కావాల్సి ఉండగా ఏదో వచ్చాం అనిపించుకోవడానికి మధ్యాహ్నం 1గంట కు హాజరయ్యారు. ఈ సమావేశంలో గ్రామాల్లోని సమస్యలపై చర్చించేందుకు అవకాశమున్నా తూతూమంత్రంగా నిర్వహించి చేతులు దులుపుకున్నారు. మండల వ్యాప్తంగా



పలు గ్రామ పంచాయతీల్లో అధికంగా తాగునీటి సమస్యలు, మురికి కాలువల సమస్యలు పారిశుధ్యం సమస్యలు ఉన్నాయి. కానీ ఏ ఒక్క సమస్యనైనా అధికారుల దృష్టికి తీసుకొచ్చేవారు కరువయ్యారు. పలుశాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. సభ్యులు ఎవరూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకు రాలేదు. దీంతో సమావేశం గంటన్నరలో ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఎంపీడీవో కుసుమకుమారి, జడ్పిటిసి చింతల అంజలి శ్రీనివాస్, పలు శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# అనంత వెంకట్రామిరెడ్డిని కలిసిన కనేకల్ వైసీపీ నాయకులు





కనేకల్, మండల విలేఖరి – మాల్యం కిరణ్ కుమార్, జూన్ 24 (శుభోదయం న్యూస్): వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డిని సోమవారం కనేకల్ మండలానికి చెందిన వైసిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు జిల్లా కేంద్రంలో యువత పోరు ర్యాలీ సందర్భంగా వీరు కలిశారు వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు మారెంపల్లి మరెన్న, కనేకల్ మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి తదితరలు పాల్గొనారు.

# డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన లేపాక్షి మండలం బిజెపి అధ్యక్షులు ఎం నరసింహామూర్తి.



లేపాక్షి మండల రిపోర్టర్ అమరేష్ ( శుభోదయం న్యూస్) మండల పరిధిలోని రజహ్ ఫంక్షన్ హాల్ నందు స్వతంత్ర భారతదేశంలో దేశం కోసం బలిదానం చేసిన మొట్టమొదటి దేశభక్తుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ లేపాక్షి మండలం బిజెపి అధ్యక్షులు ఎం నరసింహామూర్తి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్టికల్ 370కి (కాశ్మీర్ లోకి ఎవరైనా ప్రవేశించడానికి పర్మిట్ ప్రత్యేక ప్రధానమంత్రితో పాటు ఆ రాష్ట్రానికి ప్రత్యేకమైన జెండాను మంజూరు) కు వ్యతిరేకంగా నెహ్రూతో విభేదించిన తర్వాత భారతీయ జనసంఘ్ స్థాపించారన్నారు. ఆర్టికల్ 370 కు వ్యతిరేకంగా ముఖర్జీ గారు "ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ ఔర్ దో నిషాన్ నహి ఛాలెంగే" (ఒకే దేశానికి రెండు రాజ్యాంగాలు , ఇద్దరు ప్రధాన మంత్రులు మరియు రెండు జాతీయ జెండాలు ఉండకూడదు ) అనే నినాదంతో భారీ సత్యాగ్రహాన్ని ప్రారంభించారన్నారు. భారతీయ పౌరులు కాశ్మీర్లో స్థిరపడకుండా నిషేధించిన మరియు వారు ఐడి కార్డులు తీసుకెళ్లాలని తప్పనిసరి చేసిన చట్టాన్ని నిరసిస్తూ 1953లో ముఖర్జీ కాశ్మీర్ పర్మిట్ లేకుండా జమ్మూ కాశ్మీర్‌కు వెళ్లాలని కాశ్మీర్‌లోకి సరిహద్దు దాటుతుండగా అరెస్టు చేయబడ్డారన్నారు. ఆయన జైల్లో ఉండగా అనారోగ్యం అని చెప్పి వారి సరిపడని మందులు ఇవ్వడం కారణంగా 23 జూన్ 1953న నిర్బంధంలో మరణించారన్నారు. ఆయన బలదానం కారణంగా పర్మిట్ నిబంధన రద్దు చేయబడినప్పటికీ దేశం ఒక గొప్ప దేశ భక్తుడిని కోల్పోయిందన్నారు. 2019 ఆగస్టు 5న, నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసి శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి కల సాకారం చేసారన్నారు. నేడు వారి పుణ్యతిథి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాను అని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఆదిమూర్తి. మండల ప్రధాన కార్యదర్శి నరసింహామూర్తి. ఉపాధ్యక్షులు చంద్రశేఖర్. నీరు కంటి ఆంజనేయులు. యువ మోర్చా మండల అధ్యక్షులు రాజు. సీనియర్ నాయకులు నాగరాజప్ప. తిప్పన్న. కుమార్. శ్రావణ్. పాల్గొని ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది..

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులను కలిసిన తెలుగుదేశం పార్టీ నాయకులు



తనకల్లు, మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్): తనకల్లు మండల నూతన ఎమ్మార్వో గా బాధ్యతలు చేపట్టిన సయ్యద్ సబుద్దీన్ ను,ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన రామా నాయక్ ను, అగ్రికల్చర్ ఏవో గా బాధ్యతలు చేపట్టిన భారతి ని సోమవారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోనీ 17



గ్రామ పంచాయతీల గురించి పలు సూచనలు అధికారులకు తెలియజేశారు. కలిసిన వారిలో ముఖ్యంగా హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం మరియు జిల్లా వాల్మీకి అధ్యక్షుడు అశోక్ రజక సాధికార కమిటీ అధ్యక్షులు మీరాశి వేమ నారాయణ ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు తెలుగు యువత నాయకుడు మహబూబ్ బాషా కొట్టు రమేష్ కొట్టు కిషోర్ మస్తాన్ బయ్యా రెడ్డి వికలాంగుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీపతి గంగాధర వెంకటేశు రమణ తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీపురం ఎస్పీబీవీడీ సభ హై స్కూల్ను సందర్శించి న ఎమ్మెల్సీ శ్రీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి





సిద్ధవటం, మండల విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): మండల పరిధిలోని మాధవరం వన్ గ్రామపంచాయతీలోని పార్వతీపురం ఎస్పీబీ వీడి పాఠశాలను ఎమ్మెల్సీ శ్రీ బొమ్మిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సందర్శించారు. పాఠశాల గదులను విద్యార్థులు ను పరామర్శించి అందరికీ తల్లికి వందనం వచ్చిందా అని అడిగి తెలుసుకొని, ప్రభుత్వ పాఠశాల లో అమలవుతున్న కొత్త విద్యా విధానాలను పథ కాలను ఉపయోగించుకొని చక్కగా విద్య ను అభ్యశించి అందరూ ప్రయోజకులు కావాలని తెలిపారు, పిల్లల ఉత్సహాన్ని, సామర్థ్యలను క్ర శిక్షణ ను అభినందించారు, ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండంట్ ఎం. డీ. మధు, అధ్యక్షులు ఎం. డి. ప్రసాద్ సీనియర్ టి డిపి నాయకులు ఎం. డి. మల్లికార్జున, గ్రామ టి. డి. పి. ప్రముఖులు,చీరాల సుబ్బారాయుడు, రెంటల రవి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# విలేజ్ సర్వేయర్ల సమస్యలు పరిష్కరించండి



తొట్టంబేడు, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): మండలంలో పనిచేస్తున్న విలేజ్ సర్వేయర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం స్థానిక ఎంపీడీవో సురేంద్రనాథ్ , డిప్యూటీ తాసిల్దారు జీవన్ కుమార్ లకు వినతిపత్రం అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సచివాలయాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న హేతుబద్ధీకరణలో భాగంగా మిగులు సిబ్బంది అయిన 4722 మంది విలేజ్ సర్వేయర్ల భవిష్యత్తు పై సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు . గ్రేడ్ 3 నుండి గ్రేడ్ 2 గా హోదా మార్చినందున , పే స్కేల్ లో తగిన మార్పులు చేయాలన్నారు .అన్ని జిల్లాలో సీనియారిటీ లిస్ట్ లను వెంటనే పబ్లిష్ చేయాలని డిమాండ్ చేశారు .అర్హత కలిగిన వారందరికీ పదోన్నతి వచ్చేలా సర్వీస్ రూల్స్ లో తగిన మార్పులు చేయాలని కోరారు . రీసర్వేకి సంబంధించి పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# శ్రీకాళహస్తిలో వికసిత భారత్ సభ



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): బిజెపి 11 సంవత్సరాల పాలన వికసిత భారత సంకల్ప సభ సోమవారం శ్రీకాళహస్తిలో ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సమావేశానికి శ్రీకాళహస్తి, ఏర్పేడు, తొట్టంబేడు మండలాలకు చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్,జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప ప్రసంగిస్తూ 11 ఏళ్ల పాలనలో బిజెపి దేశాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దుతూ అత్యున్నత పరిపాలన అందించింది అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని సమగ్ర అభివృద్ధి చేయడమే కాకుండా ప్రజల సంపూర్ణ ఆరోగ్యం కోసం వివిధ రకాల ఆరోగ్య బీమా పథకాలను అమలు చేస్తున్నారని,వీటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కంద్రిగ ఉమా, శైలజ, గరికపాటి రమేష్ బాబు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జొయిల్ అనే విద్యార్థికి ఆర్థిక స్తోమత లేక కళాశాల ఫీజు విషయం తెలుసుకున్న శేషు కుమార్ విద్యార్థికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ – సురేష్ (శుభోదయం న్యూస్) : గన్నవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ నిడమర్తి సౌజన్య– నాగేశ్వరరావు భారతీయ జనతా పార్టీ లో చేరిన సందర్భంగా గన్నవరం గ్రామ పంచాయతీ కార్యాలయం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్ శేషు కుమార్ ఇరువురుని అభినందించారు. అనంతరం గన్నవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శ్యామా ప్రసాద్ ముఖర్జీ పుణ్యతిథి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శేషు కుమార్ మాట్లాడుతూ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జాతీయవాద నేతలలో ముఖ్యులని, 1951లో భారతీయ జనసంఘ్ స్థాపించిన ముఖర్జీ ఆధునిక హిందుత్వ, హిందూ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించారని, హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యులైన శ్యామా ప్రసాద్ ముఖర్జీ జనసంఘ్‌ను స్థాపించారు. కోల్‌కత లోనే ఉన్నత విద్యాభ్యాసం అభ్యసించి ప్రారంభంలో కాంగ్రెసు వాదిగానే రాజకీయ జీవితం ఆరంభించారని, స్వాతంత్ర్యానికి పూర్వం జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వంలో పరిశ్రమల మంత్రిగా పనిచేశారని, 1949లో ఢిల్లీ ఒప్పందానికి వ్యతిరేకంగా కాంగ్రెసు పార్టీ నుంచి తప్పుకొని అక్టోబరు 21, 1951 న జనసంఘ్ పార్టీని స్థాపించి, ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా కొనసాగారని శేషు కుమార్ తెలిపుతు, శ్యామా ప్రసాద్ ముఖర్జీపుణ్యతిథి కార్యక్రమం లో భాగంగా పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన ఏ విద్యార్థిని విద్యార్థులు కూడా ఉన్నత విద్యలో సరైన ఆర్థిక వనరులు లేకుండా చదువుని మధ్యలో నిలిపివేసే ప్రసక్తి ఉండకూడదని లక్ష్యం తో దళిత వాడకు చెందిన చిట్టూరి జొయిల్ అనే విద్యార్థికి ఆర్థిక స్తోమత లేక కళాశాల ఫీజు కట్టలేకపోవడం తో విషయం తెలుసుకున్న శేషు కుమార్ విద్యార్థికి 5000వేల రూపాయలు చదువు నిమిత్తం ఆర్థిక సహాయం విద్యార్థికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి సి. హెచ్ రాజశేఖర్ , గన్నవరం మండల ప్రధాన కార్యదర్శి శ్రీ ఏ. రాజశేఖర్ రెడ్డి , గన్నవరం మండల ఉపాధ్యక్షులు యస్.కే బాజీ , గన్నవరం మండల కార్యదర్శి కొల్లి సురేష్ కార్యకర్తలు విద్యార్థి తల్లి తండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## కర్లపాలెం ఎండిఓ కీ గ్రీవెన్స్ లో గిరిజన సమస్యలు వివరిస్తున్న తిరువీధుల శంకర ప్రసాద్




(శుభోదయం న్యూస్) బాపట్ల జిల్లా : కర్లపాలెం మండలం లోని కర్లపాలెం ఎమ్మార్వో, గ్రీవెన్స్ లో గిరిజనుల కొరకు అర్జీ ఇచ్చిన యానాది హక్కుల పోరాట సమితి ప్రెసిడెంట్, టీడీపీ రాష్ట్ర నాయకులు తిరువీధుల శంకర ప్రసాద్, అర్జీ ఇచ్చి గిరిజనుల ఆధార్, కొత్త రేషన్ కార్డ్స్, క్యాస్ట్ సర్టిఫికెట్, గురించి ఎమ్మార్వో, ఎండిఓ,కీ వివరిచడం జరిగినది, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# విద్య ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ బాబుకు ఘన స్వాగతం



(శుభోదయం న్యూస్): బాపట్ల జిల్లాలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కి అడుగడుగునా ప్రజల ఘన స్వాగతం పలికారు. జె.పంగులూరు, ఆరికట్లవారిపాలెం, గంగవరం గ్రామాలలో నేతలు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు, పూలమాలలతో ఆహ్వానం పలికారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## శ్రీ వారి కోనేరును సత్వరమే అభివృద్ధి పరిచి భక్తులకు అందుబాటులోకి తీసుకొని రావాలి



తనకల్లు, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్) : నవ నారసింహ స్వామి క్షేత్రాల్లో ఒకటిగా ప్రహ్లాద సమేతంగా వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయం. ఈ క్షేత్రంలో శ్రీ వారు కోనేటి రాముడుగా , కొండల రాయుడుగా , ఉట్ల నరసింహుడుగా భక్తుల చేత పూజలు అందుకుంటున్నారు.అటువంటి కోనేటి రాయుడికి కోనేటి స్నానం కరువయ్యిందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కోనేరు అభివృద్ధి పేరుతో 2019 వ సంవత్సరంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ నుంచి 2 కోట్ల



రూపాయలకు పైగా వెచ్చించి గత ప్రభుత్వం ఏ మాత్రం అనుభవంలేని వ్యక్తులకు కోనేరు అభివృద్ధి పనులు అప్పగించి నాసిరకంగా నాణ్యత లేని పనులు 60% పనులు పూర్తి చేసారు. శ్రీ స్వామి వారి ఆగ్రహం చేతనో ఏమో తెలియదు కానీ ఎన్నడూ లేని విధంగా వరదలు వచ్చి ఆ కోనేరు మొత్తం వరదల్లో కొట్టుకొని పోయింది పోనీ ఆ తరువాత అయినా వారి తీరు మారిందా అంటే అదే లేదనే చెప్పాలి శ్రీ వారి భృగు తీర్థాన్ని మురుగునీటి కుంటగా మార్చేశారు.భక్తుల నుంచి తీవ్ర వ్యతిరేకత రాగానే మళ్ళీ అభివృద్ధి పనులను పునః ప్రారంభం చేశారు అయినా పూర్తి అయ్యిందా అంటే అదీ జరగలేదు.ఇదే విషయంపై పలుమార్లు హిందూ ధార్మిక సంస్థల తరపున ఆలయ అధికారులకు తెలిపినా ప్రయోజనం లేకపోయింది.ప్రస్తుతం ఆ కోనేరు చుట్టూ పెద్ద పెద్ద గుంతలు త్రవ్వడం వల్ల మురుగు నీరు చుట్టూ చేరి విష పురుగులు సంచరిస్తున్నాయి.అంతే కాకుండా రోడ్డుకు అనుకోని ఉండడం హిందూపురం , బెంగళూరు వంటి ప్రధాన ప్రాంతాలకు వెళ్లడానికి ఇదే ప్రధాన రహదారి కావడం వల్ల ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే అందరూ బాధపడాల్సిన పరిస్థితి ఉంటుంది. ఆ దేవ దేవుని ఆశీస్సులతో,కదిరి నియోజక వర్గం ప్రజల మద్దతుతో 2024 సార్వత్రిక ఎన్నికల్లో %చీణాా% కూటమి ప్రభుత్వం విజయం సాధించి కదిరి నియోజకవర్గంలో %చీణాా% కూటమి తరపున కందికుంట వెంకటప్రసాద్ అన్న గారు విజయం సాధించడం శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి పరచాలని ప్రయత్నాలు చెయ్యడం మనం అంతా హర్షించదగిన విషయం.కావున ఆలయ కార్య నిర్వహణ అధికారి ప్రస్తుతం శ్రీ వారి కోనేరు ఉన్న పరిస్థితిని ఆయన దృష్టికి తీసుకొని వెళ్లి రాబోయే 2026 వ సంవత్సరం శ్రీ వారి బ్రహ్మోత్సవాల లోపైనా కోనేరును అభివృద్ధి భక్తులకు అందుబాటులోకి తీసుకొని రావాలని రాయల్ పీపుల్స్ ఫ్రంట్ తరపున మరియు శ్రీవారి భక్తుల తరపున కోరుకుంటున్నాం.

## ఇంకుడు గుంతల శుభ్రం మరియు మురుగునీటి కాలువల పూడిక తొలగింపు

**నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి పర్యవేక్షణలో...**



రామగుండం మండలం, రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్): వంద రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో సోమవారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణం ఉన్న రెండు ఇంకుడు గుంతలను, నగర పాలక సంస్థ కార్యాలయం వెనుక మరో ఇంకుడు



గుంతను శుభ్రం చేసి పూర్తి స్థాయిలో ఉపయోగంలోకి తీసుకువచ్చారు. అలాగే మురుగు 27, 49 , 50 డివిజన్ లలో ప్రవహిస్తున్న మురుగునీటి కాలువల్లో పూడిక తొలగింపు పనులు చేపట్టారు. ఆ తరువాత వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక ఫ్లెక్సీ బోర్డు ఎదుట నగర పాలక సంస్థ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది "సెల్ఫీ" లు దిగారు . నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ఈ కార్యక్రమాలను పర్యవేక్షించడంతో పాటు వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతం చేస్తామని నగర పాలక సంస్థ సిబ్బంది , మెప్మా సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార స్వామి , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , మెప్మా సి ఓ లో శ్వేత , ఊర్మిళ , ప్రియ దర్శిని తదితరులు పాల్గొన్నారు.

## దళితులు ఆర్థికంగా ఎదగాలి అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం జాతీయ కోఆర్డినేటర్ యస్. వరుణ్ కుమార్



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), జూన్ 23: అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం రాష్ట్ర కమిటీ 18 వ కోర్ కమిటీ సమావేశం రెడ్ హిల్స్ ఉన్న రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ముందుగా బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి సమావేశాన్ని ప్రారంభించారు.ఈ సమావేశంలో జాతీయ కోఆర్డినేటర్ యస్. వరుణ్కుమార్, రాష్ట్ర అధ్యక్షులు కాదారం వినయ్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్క నాగరాజు ప్రసంగిస్తు దళితులు ఆర్థికంగా ఎదగాలని ఎస్సీ కార్పొరేషన్ లోన్స్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఉపాధి పొందాలని, రాబోయే రోజుల్లో జనాభా లెక్కల్లో మరియు క్యాస్ట్ సెన్సస్ లో విధిగా పాల్గొని తమ పేర్లు నమోదు చేసుకోవాలని,ప్రభుత్వం ద్వారా దళిత సంక్షేమానికి సంబందించిన పథకాలను దళితులకు అందె విదంగా కృషి చేయాలని. ముఖ్య%శీ%గా యువత అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. త్వరలోనె గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ని రద్దు చేసి నూతన కమిటీ ని ఎన్నుకుంటారని




వక్తలు తెలిపారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర సీనియర్ నాయకులు మధుకర్, భాస్కర్, రాష్ట్ర సెక్రటరీ జనరల్ జైప్రకాష్,రాష్ట్ర కోశాధికారి బాపనపల్లి ప్రమోద్ కుమార్, రాష్ట్ర కార్యదర్శులు శంకర్, అప్పలరాజు,జాయింట్ సెక్రటరీ ప్రభుదాస్, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు మంజుల, సాతిరి వినయ్ కుమార్, ఆర్గనైసింగ్ సెక్రటరీ జక్కుల అశోక్, ఖైరతబాద్ నియోజకవర్గం అధ్యక్షులు సునీల్ కుమార్,కర్క మహేష్, చక్రి,రమేష్ పాటిల్,మి దాని యస్సీ అసోసియేషన్ నాయకులు మహేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి ప్లై ఓవర్ కు పీజేఆర్ పేరు పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కర్క నాగరాజు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), జూన్ 23: ఈ నెల 28న ప్రారంభించబోతున్న కొండాపూర్ నుండి గచ్చిబౌలి ప్లైఓవర్ కు దివంగత కార్మిక నేత, మాజీ కార్మిక శాఖ మంత్రి, మాజీ సి.ఎల్.పి లీడర్ పి. జనార్దనరెడ్డి పేరు పెట్టడం పట్ల పీజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు, టి.పి.సి.సి. లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్క నాగరాజు హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. గరిబోళ్ల బిడ్డ,పీజేఆర్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తుంచి, అయన 1995 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నాయకుడిగా కేవలం 26 మంది ఏమ్మెల్యేల సహకారంతో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రజా సమస్యలపై అలుపెరుగనిపోరాటం చేసి ఏలూరు స్కాం, ఇమాక్స్ థియేటర్ ల్యాండ్, తెలంగాణ ప్రాంత సమస్యలు అయినా పెద్దమనుషుల ఒప్పందం, ముల్కి నిబంధనలు,610.జి.ఓ., పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులరిటీ, ఆలమట్టి డ్యామ్ ఎత్తు, హైదరాబాద్ జంట నాగరాలకు కృష్ణా నీళ్లు, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్ నగరానికి మెట్రో ట్రైన్ అవశ్యక్తను గుర్తించి ఢిల్లీకి వెళ్లి మెట్రో పితామహుడు శ్రీధరన్ కలిసి మెట్రో కావాలని పోరాటం, అనేక మంది పేద ప్రజలకు హైదరాబాద్ నగరం లో పట్టాలు ఇప్పించడం ఇలా అనేక సమస్యల పై స్వపక్షం అయినా, విపక్షం అయినా ప్రజాల పక్షాన పోరాటం చేసిన గొప్ప నాయకుడు పీజేఆర్ గచ్చిబౌలి కు ప్లై ఓవర్ కు పీజేఆర్ పేరు పెట్టడం వల్ల వారికి నిజమైన నివాళి అర్పించి నట్టు అయ్యింది. పీజేఆర్ కు సముచిత గౌరవాన్నివ్వడం పట్ల సంతోషాన్ని వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తొలి నుంచి కూడా పీజేఆర్ పోరాట పటిమను, ప్రజలతో ఆయన మెలిగిన తీరును సందర్భం వచ్చినప్పుడల్ల ప్రశంసిస్తూనే ఉన్నారని గుర్తు చేశారు. హైదరాబాద్ అంటే పీజేఆర్, పీజేఆర్ అంటే హైదరాబాద్ అనే స్తాయికి వారు వెళ్లారని పేద ప్రజల గుండెల్లో వారు చిరస్తాయి గా నిలిచిపోయారు. తెలంగాణా వచ్చిన తరువాత బి.ఆర్.యస్ ప్రభుత్వం ఆయనను పట్టించు కోలేదు. కానీ ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తుమన్నారు.పీజేఆర్ చేసిన పోరాటాలకు గుర్తుగా అయన పేరు చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

## కాలం చెల్లిన పాఠశాల బస్సులను సీజ్ చేయాలి : చిప్పకుర్తి శ్రీనివాస్



మంచిర్యాల, జిల్లా ప్రతినిధి శ్రీనివాస్ (శుభోదయం న్యూస్): జిల్లాలోని విద్యా సంస్థలకు చెందిన కాలం చెల్లిన బస్సులను సీజ్ చేయాలని కోరుతూ తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో జిల్లా రవాణాశాఖ అధికారికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక (టివియువి) రాష్ట్ర నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యా సంవత్సరం ప్రారంభమైన తరుణంలో ప్రైవేటు పాఠశాలలు ధనార్జనే ధ్యేయంగా ఫిట్ నెస్ లేని కాలం చెల్లిన బస్సుల ద్వారా విద్యార్థులను రవాణా చేస్తూ రవాణా శాఖ నిబంధనలను తుంగలో తొక్కుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కొన్ని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు విద్యార్థులను తమ పాఠశాల బస్సుల ద్వారా రవాణా చేస్తామని తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి అడ్మిషన్స్ చేసుకున్న తర్వాత ప్యాసింజర్ ఆటోలతో మరియు టాటా ఏస్ ల ద్వారా తరలిస్తూ,ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తమకు సంబంధం లేదంటూ తప్పించుకుంటున్నాయని అన్నారు. రవాణాశాఖ అధికారులు ప్రైవేటు పాఠశాలలను పైపై తనిఖీలు చేస్తూ ఫిట్నెస్ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారని, జిల్లాలో చాలా బస్సులు ప్రమాదపు అంచుల్లో ఉన్నాయని ప్రమాదం జరిగినప్పుడు మాత్రమే అధికారులు హడావుడి చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా రవాణాశాఖ అధికారులు స్పందించి జిల్లాలో కాలం చెల్లిన పైపై మెరుగులు కనిపించే పాఠశాలల బస్సులకు మరియు యాజమాన్యాలకు భారీ మొత్తంలో జరిమానాలు విధించి బస్సులను సీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బి రమేష్ మరియు సందేశ్ లు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన ఎడవల్లి కిష్టయ్య చాలా రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు, సమాచారం తెలిసిన వెంటనే వారి దశదినకర్మ కి వారి యొక్కకుటుంబ సభ్యులకి ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5,000/ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి,నారమళ్ళ ఉప్పలయ్య,చవా వెంకటేష్,బూడిది పాపయ్య,మల్లెం నరేష్,నాగలి యాదయ్య,బూడిద నరసింహ,బూడిదసుఖేందర్,ఎడవల్లి నరేష్,ఎడవల్లి రమేష్, ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం ఆపాలి ఎస్.వీరయ్య, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు




గోదావరిఖని టౌన్, రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్): ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా దేశాలు జరుపుతున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలని, శాంతి నీ నెలకొల్పాలని ఈ రోజు సిపిఎం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని పార్టీ ఆఫీసు నుండి ర్యాలీ గా వెళ్లి మెయిన్ చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం తెలియచేయడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎస్.వీరయ్య హాజరై మాట్లాడుతు ఇరాన్ దేశంలో రసాయనిక ఆయుధాలు తయారు చేస్తున్నారని అదేవిధంగా అణ్వాయుధాలు తయారు చేస్తున్నారని ఆరోపణలు మోపి ఇజ్రాయెల్ ఇరాన్ పై ఎలాంటి హెచ్చరిక లేకుండా బాంబులతో దాడులు చేశారని అన్నారు. అమెరికా దేశం ఇరాన్ లో అణ్వాయుధాలు ఉన్నాయో లేవో తెలుసుకోవడానికి సర్వే చేయిస్తే అలాంటిది ఏం లేదని సర్వే రిపోర్ట్ ఇచ్చారని ఆయన అన్నారు. అయినప్పటికీ అమెరికా ఇరాన్ పై ఇజ్రాయెల్ తో కలిసి యుద్ధం చేయడం సిగ్గుచేటని అన్నారు. కానీ మొదట అణ్వాయుధాలు తయారు చేసిన దేశం అమెరికా దేశం అని అంతే కాకుండా హిరోషిమా,నాగసాకి మీద దాడి చేసింది అమెరికా దేశం అని అన్నారు. మరో అడుగు ముందుకేసి ఇరాన్ అధ్యక్షులు యుద్ధం ఆపి చర్చలకు రాకపోతే ఇరాన్ అధ్యక్షులును చంపేస్తాం అని అమెరికా అధ్యక్షులు ట్రంపు నిస్సిగ్గగా మాట్లాడం సిగ్గుచేటని అన్నారు.యుద్ధం మొదలు పెట్టింది ఇజ్రాయెల్ దేశం అయితే ఆ దేశాన్ని మరింత ప్రోచ్చహించెల ఉందని అన్నారు. అంతే కాకుండా ఈమధ్య భారత్ పాకిస్థాన్ యుద్ధం జరుగుతున్న సందర్భంలో కూడా నేనే యుద్దాన్ని ఆపానని ట్రంప్ చెప్పడం అందుకు దాన్ని మోడీ వ్యతిరేకించక పోవడం పైగా అమెరికా దేశం నుండి వస్తువుల దిగుమతి పైఎలాంటి సుంకాలు విదించవద్దని అమెరికా దేశ అధ్యక్షులు హెచ్చరించిన మోడీ మౌనంగా ఎందుకు ఉండాలని అన్నారు. అదేవిధంగా ఇప్పటికైనా మోడీ అమెరికా సామ్రాజ్యవాదానికి దాసోహం అవుతారా లేక ప్రపంచ శాంతికి అనుకూలంగా ఉంటారా తేల్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై. యాకయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ .ముత్యం రావు, వేల్పుల కుమారస్వామి, ఎ.మహేశ్వరి, ఎం.రామా చారి,జిల్లా కమిటీ సభ్యులు గణేష్,కొమురయ్య,జ్యోతి,బిక్షపతి,రవీందర్,శైలజ,నాయకులు నర్సయ్య, రాజిరెడ్డి,లక్ష్మారెడ్డి,నాగమణి,శివకుమర్,అరవింద్,బిక్షపతి,సమ్మక్క,అనూష,నర్సింగరావు, రమ,లింగయ్య,వెంకటస్వామి,భాస్కర్,మల్లేష్,సందీప్, శ్రవణ్,సారయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవలేబుల్ స్కూల్ ద్వారా ఎంపికైన దళిత విద్యార్థి విద్యార్థునులకు న్యాయం చేయండి

**పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష కి వినతిపత్రం**

**భూషిపాక సంతోష్ మహారాజ్ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు**



రామగుండం మండలం, రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్): బెస్ట్ అవలేబుల్ స్కూల్ బాధితుల పక్షాన ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష కి బెస్ట్ అవైలబుల్ స్కూల్ ద్వారా ఎంపికైన పేద బడుగు బలహీన వర్గాల దళిత విద్యార్థి విద్యార్థులకు న్యాయం చేయాలని వినపత్రం ఇవ్వడం జరిగింది, బాధితులు వారి పక్షాన ఎస్సీ రిజర్వేషన్ పర్యవేక్షణ సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు భూష్పాక సంతోష్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ షెడ్యూల్డ్ కులాల విద్యార్థినీ, విద్యార్థులకు బెస్ట్ అవేలబుల్ స్కూల్ నందు ప్రవేశములు ప్రవేశపెట్టి ఆయా నియోజకవర్గాల



పరిధిలో ఉన్న ప్రైవేట్ స్కూళ్లకు అనుబంధం చేసి దళిత నిరుపేద విద్యార్థులకు సీట్లు కేటాయించడం జరిగింది. 2022-2023 విద్యా సంవత్సరములలో అంతకుముందు, ఇప్పుడు ఉన్నటువంటి విద్యార్థులకు ఈ పథకం వర్తించదు అంటూ రామగుండం నియోజకవర్గంలో ఉన్న విశ్వభారతి స్కూల్, వివిధ నియోజకవర్గాలు ఉన్న స్కూల్స్ , అన్ని ప్రభుత్వం నుంచి మాకు డబ్బులు రావడం లేదు కనుక బుక్స్, బెల్ట్, టై, బస్సు ఫీజు, మేము ఇవ్వము,మీరేకట్టుకోవాలి, యాజమాన్యము పిల్లల తల్లిదండ్రుల పైన ఒత్తిడి తీసుకురావడంతో పాటు మీరు అధికారులకు ఎవరికైనా చెప్పుకోండి అంటూ, పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు, ఈ సందర్భంగా మా దృష్టికి వచ్చింది ఇన్ని సంవత్సరాల నుండి షెడ్యూల్ అభివృద్ధి కులాల శాఖ ద్వారా, బెస్ట్ అవైలబుల్ స్కూల్ ద్వారా ఎంపికై స్కూళ్లలో నిరుపేదలైన విద్యార్థి విద్యార్థులకు ఇప్పుడు మేము బుక్స్, టై, బెస్ట్, షూ, బస్ ఫీజు, మీరే కట్టుకోవాలి, అని అంటున్నారు కావున ప్రభుత్వానికి ప్రజా ప్రతినిధులకు అధికారులకు తెలియజేస్తున్నాము, స్కూల్ స్టార్ట్ అయ్యేతరణం లో పిల్లల్లో ఈ విధంగా ఇబ్బంది పెట్టడం కరెక్ట్ కాదు, వారిని ఇప్పుడు ఫీజు కట్టమని అంటే ఎలా వారు కూలీ నాలి పని చేసుకొని బ్రతికే వాళ్ళు, షెడ్యూల్ కులాల ద్వారా ప్రభుత్వముకు సీటు కేటాయించింది అని భరోసాతో ఉన్న దళిత కుటుంబాల్లో బాధ కలిగింది. ఈ పేద దళిత బడుగు బలహీన విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని అధికారులను, ప్రజా ప్రతినిధులను ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపల్లి జిల్లా పక్షాన డిమాండ్ చేస్తున్నాం . న్యాయం చేయని పక్షాన రాబోయే రోజులలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ నాయకులు ఉప్పులేటి శంకర్, భుష్పక గంగారం, జూల రవి, మహేందర్, శంకర్, రాజు మల్లేష్, జ్యోతి, శిరీష, అంజలి, మమత, పేరెంట్స్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ బోర్ల పై చర్యలు తీసుకోవాలి - నీటి వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్

శేరిలింగంపల్లి మండల పరిధిలోనీ మక్త మహబూబ్ పేట్ లో అక్రమంగా నడుస్తున్న నీటి బోర్ల పై చర్యలు తీసుకోవాలనీ గ్రామస్తులు శేరిలింగంపల్లి ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు.' మక్తా గ్రామంలో కొంతమంది పెత్తం దారులు అక్రమంగా బోర్లు వేసి ట్యాంకర్ల ద్వారా నీటిని అమ్ముకుంటున్నారనీ, ట్యాంకర్ల ద్దార నీళ్లు అమ్మడం ద్వారా గ్రామంలోనీ ఇండ్లల్లో ఉన్న బోర్లు ఎండి పోయి నీటికి చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. గ్రామంలో గతంలో కొందరు అక్రమంగా వేల ఫీట్ల లోతులో బోర్లు వేసి నీటి వ్యాపారం చేయడం వల్ల, తమ ఇండ్లలో బోర్లు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సత్యనారాయణ ఎన్ క్లేవ్ లో ఓ ఇంటి గేటు ముందు బోరు వేసి, ఇంటి వెనుకవైపు సంపు కట్టి దాంట్లో నీటిని నింపి అక్కడి నుండి ట్యాంకర్ల ద్వారా నీటి వ్యాపారం చేస్తున్నారని పేర్కొన్నారు. గ్రామం లో కూడా ఓ వ్యక్తి ఇలా చేయడం వల్ల కూడా తమ ఇండ్లలో బోర్లు ఎండి పోయి తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. అక్రమ నీటి వ్యాపారం చేయడం వలన గ్రామ ప్రజలకు నీటి కష్టాలకు గురిఅవుతున్నారు. కొత్తరా నీటి ట్యాంకరులను నిలిపివేసి వారి బోర్లను తీయించగలరనీ కోరారు. ట్యాంకర్లను నిలిపి వేసి, తమ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మక్తా లో తక్షణంమే అక్రమ నీటి వ్యాపారుల పై కఠిన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయం పై గతం లో ఎన్ని సార్లు పిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోలేరని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పుడు కూడా చర్యలు తీసుకోకపోతే ఉన్నతాదికారుల ద్రుష్టికి తీసుకు పోయి, స్థానిక అధికారుల పై పిర్యాదు చేస్తామని అన్నారు. లేని యెడల ఎమ్మార్వో కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

మల్దకల్ మండలం పరిధిలోని పాల్వాయి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. నేటి యువత అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, పీ ఏ సీ ఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, మాజీ సర్పంచ్ శివరాం రెడ్డి నాయకులు సీతారాం రెడ్డి, అజయ్, వెంకటన్న, కురుమన్న, జీవన్ రెడ్డి, ఎల్లప్ప, రంజిత్ ,మహేష్ వీరేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ళను తక్షణమే మంజూరు చేయాలి

**కొత్తగూడెం కార్పొరేషన్ లో పారిశుధ్య పనులు మెరుగుపరచాలి**

**దోమల నివారణకు చర్యలు చేపట్టి, మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించాలి**

**కొత్తగూడెం మున్సిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి**

భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాలు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచన మేరకు సోమవారం కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం కొత్తగూడెం కార్పొరేషన్ మేనేజర్ ప్రసాద్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ నిరసన ధర్నాలో సీతాలక్ష్మీ మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని అన్నారు. వెంటనే దోమల నివారణకు దోమల మందు పిచికారి చేయించాలని సూచించారు. కొత్తగూడెంలో అర్హులైన పేదలందరికీ తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెం పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను నోటీస్ బోర్డులో ప్రదర్శించాలని కోరారు. అన్ని వీధుల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. డ్రైనేజీలో పేరుకుపోయిన వ్యర్థాలను వెంటనే తొలగించాలని చెప్పారు. మిషన్ భగీరథ పథకం కోసం ఎక్కడికక్కడ పైప్ లైన్ ల కోసం తవ్విన గుంటలను పూడ్చి రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి. తవ్విన గుంటల వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే నినాదాన్ని సీఎం రేవంత్ రెడ్డి మరిచారని విమర్శించారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించాలని తెలిపారు. ఈ నిరసన ధర్నాలో మాజీ కౌన్సిలర్లు ప్రసాద్, పల్లపు రాజు, మైనారిటీ సెల్ నాయకులు ఖాజా భక్ష్, మునీర్, హుస్సేన్, ఎస్సీ సెల్ రామిళ్ళ మధు, ఎస్టీ సెల్ నాయకులు పూర్ణచందర్, అజ్మీరా విజయ్, రాజ మల్లయ్య, షమ్మీ, మొయినుద్దీన్, సూరి, అశోక్, నగేష్, బాబు జానీ, నాగ రాజు, మజీద్, అన్వర్ ఖాజా, తుంగ కనకయ్య, ఆర్ శ్రీనివాస్,వెంకట రమణ,రమేష్ శ్రీదేవి, శైలజ, కోమల, శ్రీనిజ, సుందర్ పాసి, టింకు, సోనీ పాసి, సౌజన్య, ఆశ, మాధవి, స్వర్ణ, లక్ష్మి, కమల, విజయ, జి విజయ, సుహాని, మహేశ్వరి, రమణ, శ్రావణ్, నసీమా, మహబూబ్, షేక్ బాజీ, షేక్ బిబి, సత్యవతి, ఖంరుణ్నిసా, షణ్ముఖ, సిద్దు, బన్ను, అమన్, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలోని అరూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్థలాలలో ఆయన కొబ్బరికాయ కొట్టిభూమి పూజ చేసిన అనంతరం మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ,మాజీ ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు,ఉపాధ్యక్షుడు బండారు మహిపాల్ రెడ్డి,గ్రామ శాఖ సెక్రెటరీ కొడతారు కర్ణాకర్,సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల బాలరాజు,పోలపాక నరసింహ,దామర అంజయ్య,మాజీ సర్పంచి చెన్నయ్య, జినుకల మల్లేష్, ఆకుల మత్స్యగిరి, మరి ముత్యాలు పాల సంఘం డైరెక్టర్ బుర్ర శ్రీశైలం,రెబ్బ సత్తయ్య, రెబస్ నరేష్ ,జింకల నాగరాజు ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు బడుగుల రాజు, పోలేపాక సునీల్, కొప్పుల మధు,జోల సిద్దయ్య,బోగారం ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి, వాకిటి అనంతరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## భాజపా ఆధ్వర్యం లో శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి.



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):భారతీయ జనసంఘ్ (బిజెపి) వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి వర్ధంతి (బలిదాన్ దివస్) సందర్భంగా బీర్కూర్ మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఆయనకు ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు నాగేల్ల సాయికిరణ్ మండల ,ప్రధాన కార్యదర్శి యోగేశ్వర్ మండల ఉపాధ్యక్షులు, చేపూరి హనుమాన్లు ,వడ్ల బసవరాజ్ బిజెపి కార్యకర్తలు గజేందర్ అవారి శంకర్ పాల్గొన్నారు

## సామాజిక సంక్షేమ పాఠశాలలో మిగిలిన సీట్ల కేటాయింపు పై రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్,- సురేష్,(శుభోదయం న్యూస్): రామగుండం నియోజక వర్గానికి చెందిన అర్హులైన విద్యార్థులు సామాజిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో చదివేందుకు అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో రామగుండం శాసనసభ్యులు శ్రీ ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ నేడు రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలసి, మిగిలిన సీట్ల కేటాయింపుపై ప్రాతినిధ్యం వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో ని అనేక మంది విద్యార్థులు సామాజిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో చేరేందుకు ఆసక్తిని చూపుతున్నారు. అయితే ఇంకా కొన్ని సీట్లు కేటాయించకపోవడం వల్ల విద్యార్థులు అవకాశాల నుంచి దూరంగా నిలిచే ప్రమాదం ఉంది. అందువల్ల, మిగిలిన సీట్లను అత్యవసరంగా రామగుండం విద్యార్థులకు కేటాయించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను. అని అన్నారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వినతిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులను వెంటనే ఆదేశించి మిగిలిన సీట్లను త్వరితగతిన కేటాయించే చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు

## . నిర్మల యోగ కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ వేడుకలు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్) జూన్ 23: యోగాతో ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని, దీంతో ఎలాంటి రోగాలు దరి చేరవని దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరు యోగాను అలవాటు చేసుకోవాలని నిర్మల యోగ కేంద్రం నిర్వాహకురాలు నిర్మల తెలిపారు. బొల్లారం కంటోన్మెంట్ పార్కు లో ఓల్డ్ అల్వాల్ నిర్మల యోగ కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రకాల యోగాసనాలు,సూర్య నమస్కారాలు చేశారు. అనంతరం నిర్వాహకురాలు నిర్మల మాట్లాడుతూ... ఆరోగ్యకరమైన జీవనం సాగించటానికి యోగా ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం కాబట్టి ప్రతి ఒక్కరు యోగాను జీవితంలో భాగం చేసుకుంటే ఆరోగ్యకరమైన సుఖవంతమైన జీవితాన్ని సాగించవచ్చని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో యోగా ట్రెయినర్స్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ గురుకుల లో భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే పోచారం, ఆగ్రో చైర్మన్ కాసుల.



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):బీర్కూర్ మండల కేంద్రంలో గల మహాత్మాగాంధీ జ్యోతిబాపూలె బీసీ గురుకుల పాఠశాల మరియు కళాశాల విద్యార్థుల సౌకర్యార్థం 26 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న మరుగుదొడ్ల నిర్మాణం కొరకు భూమి పూజ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు. అంతరం విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులతో సరదాగా ముచ్చటించారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలో నాణ్యమైన భోజనం అందిస్తుంది అని ప్రతి పేద విద్యార్థిని నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. బాధ్యతతో చదివి ఇటు మండలానికి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికలకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పాఠ్యపుస్తకాలను అందచేశారు గురుకుల



విద్యార్థులకు బ్యాగ్ లను అందించారు. ఈ కార్యక్రమం లో ఆర్సిఓ సత్యనారాయణ రెడ్డి పాఠశాల ప్రిన్సిపాల్ శివకుమార్,ఉమ్మడి బీర్కూర్ మండల మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు దుర్గం శ్యామల,వైస్ చైర్మన్ యమ రాములు, తిలకేశ్వరి రఘు, ఆవరి గంగారం, శశి కాంత్,విజయ్ ప్రకాశ్,శంకర్,సానెపు గంగారం, ఆరిఫ్, మన్నాన్,గాంధీ, కొరిమే రఘు,బస్వరాజ్ పటేల్ ,రచప్ప పంచాయత్ రాజ్ అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం 5వ వార్షికోత్సవ మహోత్సవంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ ముదిరాజ్ పటాన్చెరు ఇన్చార్జి భాస్కర్,



(శుభోదయం న్యూస్): పటాన్‌చెరు పట్టణంలోని ముదిరాజ్ బస్తిలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయం 5వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఉదయం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు అన్నదానం కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ మహోత్సవంలో బీఆర్ఎస్ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ ముదిరాజ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు పృథ్వీరాజ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ శక్తిస్వరూపిణి అమ్మవారి ఆశీస్సులతో పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి అని అన్నారు. సమాజాభివృద్ధి యువత అభ్యున్నతికి అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘానికి చెందిన పెద్దలు, సభ్యులు, స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## లింగంపల్లిలో శాశ్వత ప్రాతిపదికన ఆటో స్టాండ్

### ఆటో డ్రైవర్ల సంక్షేమానికి సంపూర్ణ సహకారం : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పటాన్చెరు ఇన్చార్జి భాస్కర్,




(శుభోదయం న్యూస్) : మియాపూర్ నుండి పటాన్చెరు వరకు ఆటో కార్మికుల కోసం లింగంపల్లి చౌరస్తాలో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ కింద శాశ్వత ప్రాతిపదికన ఆటో స్టాండ్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జాతీయ రహదారి 65 విస్తరణలో భాగంగా లింగంపల్లి చౌరస్తాలో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ మూలంగా స్థానికంగా ఆటో స్టాండ్ లేకపోవడం మూలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆటో డ్రైవర్లు ఇటీవల ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి తెలిపారు. ఉచిత బస్సు మూలంగా గిరాకీలు తగ్గడంతో పాటు ఆటో స్టాండ్



లేకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం పోలీసులు, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, ఆటో యూనియన్ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి ఆటో స్టాండ్ స్థలం కోసం ఎమ్మెల్యే మైపాల్ రెడ్డి బిహెచ్ఇఎల్ చౌరస్తాను పరిశీలించారు. ఎవరికి ఇబ్బందులు తలెత్తకుండా ఫ్లై ఓవర్ కింద మూడు పిల్లర్ల మధ్యన ఆటో స్టాండ్ కోసం స్థలం కేటాయించాలని జాతీయ రహదారుల సంస్థ డి ఈ రామకృష్ణ కు ఆదేశించారు. సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి వారం రోజుల్లోగా ఆటో స్టాండ్ ఏర్పాటు చేస్తామని ఆయన కార్మికులకు హామీ ఇచ్చారు. ట్రాఫిక్ ఆంక్షలు, ఉల్లంఘనల పేరుతో ఆటో డ్రైవర్లను ఇబ్బంది పెట్టకూడదని, మానవతా దృక్పథంతో వ్యవహరించాలని ట్రాఫిక్ అధికారులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ ఆటో డ్రైవర్లకు సముచిత స్థానం కల్పిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవేస్ డి ఈ రామకృష్ణ, రామచంద్రాపురం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ట్రాఫిక్ సిఐ విద్యాసాగర్ రెడ్డి, రామచంద్రాపురం సిఐ జగన్నాథ్, నగేష్ యాదవ్, ఆటో డ్రైవర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి, ఆటో డ్రైవర్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి : ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పటాన్చెరు ఇన్చార్జి భాస్కర్,



(శుభోదయం న్యూస్): పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని ముదిరాజ్ బస్తి లో శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయం ఐదవ వార్షికోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే మైపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మైపాల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, మాదిరి పృథ్వీరాజ్,ఆలయ కమిటీ ప్రతినిధులు, పట్టణ పుర ప్రముఖులు మహిళలు పాల్గొన్నారు.

## ఫోన్లు, టీవీలు చూస్తూ 'అర్ధరాత్రి' వరకు మేల్కొంటున్నారా?



తనకల్లు, మండల రిపోర్టర్ - రవీంద్ర (శుభోదయం న్యూస్): ఫోన్లు, టీవీలు చూస్తూ 'అర్ధరాత్రి' వరకు మేల్కొంటున్నారా? ఫోన్, టీవీ చూస్తూ.. రాత్రిళ్లు ఆలస్యంగా పడుకోవడం వల్ల కొన్ని గంటలు మాత్రమే నిద్రపోతారని, దీంతో ఆకలిని నియంత్రించే లెప్టిన్, గ్రెలిన్ వంటి హార్మోన్లకు అంతరాయం కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు. సరైన నిద్ర లేనప్పుడు శరీరం అధిక కేలరీల ఆహారాన్ని కోరుకుంటుందని, దీంతో బరువు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. దీర్ఘకాలం ఇదే సాగితే రక్తపోటు, డిస్లిపిడెమియా, గుండె వ్యాధులు, టైప్-2 డయాబెటిస్ వస్తాయని పేర్కొంది.

## డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముకర్జీ వర్ధంతి సందర్బంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బిజెపి నాయకులు పటాన్చెరు ఇన్చార్జి భాస్కర్,



(శుభోదయం న్యూస్): భారతీయ జనసంఘ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా హృదయపూర్వక శ్రద్ధాంజలి ఘటిస్తూ జిన్నారం మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బిజెపి నాయకులు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాపరెడ్డి జిన్నారం మండల బిజెపి అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వంగేటి రాజిరెడ్డి సీనియర్ నాయకులు దోమడుగు రమేష్ జిన్నారం మండల కార్యదర్శి వీరేష్ బూత్ అధ్యక్షులు కాదని ప్రవీణ్ లక్ష్మణ్ నాయకులు వెంకటేష్ యాదవ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జిన్నారం మండల బి జె పి కార్యదర్శిగా ఏర్పుల వీరేష్ ఎన్నిక

### పటాన్చెరు ఇన్చార్జి భాస్కర్,



(శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రానికి చెందిన ఏర్పుల వీరేష్ నిరంతరం భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తూ భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను రాష్ట్ర జిల్లా మండల పార్టీ రథసారదుల ఆదేశాలను స్వీకరిస్తూ పార్టీ బలో పితానికి అహర్నిశలు పనిచేస్తున్న తరుణంలో బిజెపి జిల్లా నాయకత్వం వంగేటి ప్రతాపరెడ్డి, మండల అధ్యక్షులు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పుల వీరేష్ ని బిజెపి మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకొని బాధ్యతలను అప్పగించడం జరిగింది, అనంతరం బిజెపి పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కంకణ బద్ధులై పనిచేస్తున్న నాకు పార్టీ ద్వారా సంపూర్ణ సహకారాన్ని అందిస్తూ నా వెన్న అంటూ ఉంటూ నాకు పూజయిస్తున్న నాయకులకు పేరుపేరునా అభివందన తెలియ చేస్తూ, నాపై నమ్మకం పెట్టి నాకు అప్పగించిన బిజెపి మండల కార్యదర్శిగా కొనసాగుతూ అహర్నిశలు శక్తివంచన లేకుండా పార్టీకి పనిచేసి పార్టీ బలోపేతానికి కంకణబద్ధులైతానని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. జిన్నారం మండల కార్యదర్శిగా ఎన్నికైన ఏర్పుల వీరేష్ కు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వంగేటి రాజిరెడ్డి, పూదూరి సుధాకర్, దోమడుగు రమేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## వాహనాలు బహిరంగ వేలం

తనకల్లు ,మండల రిపోర్టర్ రవీంధ్ర (శుభోదయం న్యూస్): వివిధ కేసుల్లో కట్టుబడిన ద్విచక్ర వాహనాలను 26.06.2025 ఉదయం 11 గంటలకు పరాకువాండ్లపల్లి లో వున్న తనకల్లు ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ లో ఎక్సైజ్ కేసుల నందు జప్తు చేయబడిన వాహనాలు వేలం చేస్తున్నామని, కావున ఆసక్తి వున్న వారు 2000/- డిపాజిట్ చేసి వేలం లో పాల్గొనవచ్చునీ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐ మారుతీ రావు ఒక ప్రకటన లో తెలిపారు.

## సుపరిపాలనలో తొలి అడుగు 'మొదటి వార్షికోత్సవ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి




(శుభోదయం న్యూస్), జీలుగుమిల్లి: కూటమి ప్రభుత్వం ఆద్వర్యంలో సచివాలయ వెనుక ప్రాంతంలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు వార్షికోత్సవ కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏడాదిలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు భవిష్యత్ కార్యాచరణ పై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమీక్షించి దిశా నిర్దేశం చేశారన్నారు. ఈ నెల 12 న జరగాల్సిన వార్షికోత్సవ సభ అహ్మదాబాద్ విమాన ఘటన వలన సోమవారం నిర్వహించారని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సహాయ సహకారాలతో పోలవరం లో కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం సంతోషం గా ఉందన్నారు. భవిష్యత్ లో ప్రజలందరూ చిరు నవ్వులతో ఉండేలా మరింత అభివృద్ధి, సంక్షేమంతో ముందుకు సాగుతాం అన్నారు. సుపరిపాలన తో స్వర్ణాంధ్ర మాదిరిగా సుపరిపాలన లో స్వర్ణ పోలవరం దిశగా అడుగులు వేస్తాం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ పి ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్, రెడ్డి అప్పలనాయుడు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తదితరులు పాల్గొన్నారు

## ఇరాన్ యుద్ధవిమానాలు, స్థావరాలపై
# ఇజ్రాయిల్ వైమానిక దాడి



టెల్ అవీవ్ : ఇరాన్ యుద్ధవిమానాలు, స్థావరాలపై ఇజ్రాయిల్ వైమానిక దాడులు చేపట్టింది. సోమవారం ఉదయం పశ్చిమ, తూర్పు మరియు మధ్య ఇరాన్‌లోని సుమారు ఆరు యుద్ధ విమాన స్థావరాలపై వైమానికదాడులు నిర్వహించినట్లు ఇజ్రాయిల్ సైన్యం (ఐడిఎఫ్) తెలిపింది. టెహ్రాన్‌లోని మెహ్రాబాద్, మషద్, డెజ్‌ఫుల్ విమానాశ్రయాలను లక్ష్యంగా చేసుకున్నట్లు పేర్కొంది. ఇంధనం నింపుకునే విమానం, ఎఫ్-14, ఎఫ్-5 మరియు ఎహెచ్-1 యుద్ధవిమానాలపై దాడి చేసినట్లు ఐడిఎఫ్ ఒక ప్రకటనలో పేర్కొంది. ఇరాన్‌లోని క్షిపణి నిల్వ సామర్థ్యాన్ని కూడా లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపింది. పశ్చిమ ఇరాన్‌లోని కెర్మాన్‌షా ప్రాంతాన్ని 15కి పైగా యుద్ధ విమానాలు తాకాయని, ఇజ్రాయిల్ భూభాగం వైపు లక్ష్యంగా ఉన్న అనేక ఉపరితలం నుండి ఉపరితలం క్షిపణి ప్రయోగ మరియు నిల్వ సామర్థ్యాలను ధ్వంసం చేసినట్లు పేర్కొంది. "ఇరాన్ పాలక సైనిక సామర్థ్యాలను తగ్గించేందుకు, ఇరాన్ గగనతలంపై ఆధిపత్యాన్ని సాధించడానికి, ఇజ్రాయిల్‌ను రక్షించేందుకు ఐడిఎఫ్ తన ప్రయత్నాలను కొనసాగిస్తోంది" అని ఐడిఎఫ్ టెలిగ్రామ్‌లో పేర్కొంది. ఇంధనం నింపే విమానం మరియు ఇరాన్‌కు చెందిన ఎఫ్-14, ఎఫ్-5, ఎహెచ్ - 1 విమానాలను కచ్చితత్వంతో దాడి చేసినట్లు ఎక్స్‌లో పేర్కొంది. దెబ్బతిన్న రన్‌వేలు, భూగర్భ బంకర్ల చిత్రాలను జత చేసింది. ఇరాన్ యుద్ధ విమానాలు ఇజ్రాయిల్‌పై ప్రయోగించేందుకు ఉద్దేశించినవని ఐడిఎఫ్ తెలిపింది.

## "నువ్వు విమానం నడపడానికి సరిపోవు.. వెళ్లి చెప్పులు కుట్టుకో" - ఇండిగోలో కుల వివక్ష




న్యూఢిల్లీ : ఇండిగో సంస్థలో కులవివక్ష బుసలు కొట్టింది. కులం పేరుతో ముగ్గురు సీనియర్ అధికారులు తనను అవమానించినట్లు 34 ఏళ్ల పైలెట్ ఒకరు కేసు నమోదు చేశారు. విమానం నడిపేందుకు సరిపోనని, చెప్పులు కుట్టుకోవాలని తీవ్రంగా అవమానించినట్లు తెలిపారు. పైలెట్ ఫిర్యాదుతో ఇండిగో అధికారులు తపస్ డే, మనీష్ సాహ్నిప మరియు కెప్టెన్ రాహుల్ పాటిల్‌లపై ఎస్‌సి,ఎస్‌టి (అత్యాచారాల నిరోధక చట్టం) కింద ఎఫ్ఐఆర్ నమోదైంది. పైలెట్ మొదట బెంగళూరు పోలీసులను సంప్రదించాడు. పైలెట్ ఫిర్యాదు మేరకు అక్కడి పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం ఈ ఎఫ్ఐఆర్‌ను ఇండిగో ప్రధాన కార్యాలయం ఉన్న గురుగ్రామ్‌కు బదిలీ చేశారు. శిక్షణా పైలెట్ ఏప్రిల్ 28న ఇండిగో గురుగ్రామ్ కార్యాలయంలో జరిగిన సమావేశాన్ని తన ఫిర్యాదులో ప్రస్తావించారు. 30 నిమిషాల పాటు జరిగిన సమావేశంలో "నువ్వు విమానం నడిపేందుకు తగినవాడివి కాదు. వెనక్కి వెళ్లి చెప్పులు కుట్టుకో. ఇక్కడ వాచ్‌మెన్‌గా ఉండేందుకు కూడా నీకు అర్హత లేదు" అని అవమానించినట్లు పేర్కొన్నారు. తనను రాజీనామా చేయమని బలవంతం చేయడమే ఈ వేధింపుల లక్ష్యమని తెలిపారు. ఎస్‌టి వ్యక్తిగా తనను కించపరిచే లక్ష్యంతో అవమానకర వ్యాఖ్యలు చేశారని అన్నారు. అన్యాయంగా జీతంలో కోతలు విధించడం, బలవంతంగా తిరిగి శిక్షణా తరగతులకు పంపించడం, హెచ్చరికల లేఖల ద్వారా తాను వృత్తిపరమైన వేధింపులకు గురయ్యానని తెలిపారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు, ఇండిగో నైతిక విలువల కమిటీకి ఫిర్యాదు చేపశారని అన్నారు. కానీ ఎటువంటి చర్య తీసుకోలేదని అన్నారు. చివరికి వేధింపులు తట్టుకోలేక పోలీసులకు ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని అన్నారు. ఈ ఘటనపై ఇండిగో ఇంకా స్పందించలేదు.

## నక్సల్స్ ఏరివేతను రాజకీయం చేయొద్దు : సచిన్ పైలట్



రాయ్ పూర్ : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన యాంటీ నక్సల్ ఆపరేషన్స్‌ని రాజకీయం చేయొద్దు అని కాంగ్రెస్ సీనియర్ నేత సచిన్ పైలట్ అన్నారు. నక్సల్స్ వ్యతిరేక కార్యకలాపాలను మరింత సమర్థంతంగా, పారదర్శకంగా ఉండాలని ఆయన కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. ప్రస్తుతం సచిన్ పైలట్ చండీగఢ్‌కి ఆ పార్టీ ఇంఛార్జిగా వ్యవహరిస్తున్నారు. రెండురోజులపాటు ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నేతల సమావేశాలు జరగనున్నాయి. ఈ సందర్భగా ఆయన సోమవారం చండీగఢ్‌కి చేరుకున్నారు. రాయ్ పూర్‌లో స్వామి వివేకానంద విమానాశ్రయం వెలుపల విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ ఎప్పుడూ హింసకు, తీవ్రవాద చర్యలకు వ్యతికంగా ఉంటుంది. దేశాన్ని, రాష్ట్రాన్ని సురక్షితంగా ఉంచడానికి మన నాయకులు తమ ప్రాణాలను త్యాగం చేశారు. తీవ్రవాదాన్ని అంతం చేయడానికి కచ్చితంగా ప్రభావవంతమైన చర్య తీసుకోవాలి. ఆ చర్య కూడా పారదర్శకంగా జరగాలి. కానీ దానిని రాజకీయం చేయకూడదు' అని ఆయన అన్నారు. కేవలం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోనే నక్సలిజాన్ని అంతం చేయడం కాదు. ఇతర రాష్ట్రాల్లో కూడా నక్సలిజాన్ని అంతం చేయాలి. దీనికి అందరూ కలిసి రావాలని సచిన్ పిలుపునిచ్చారు. నక్సలిజాన్ని అంతం చేయడానికి ముందు చర్చలు జరపాలి. ఆ చర్య కూడా పారదర్శకంగా జవాబుదారీగా ఉండాలి. ఏది జరిగినా ప్రజలకు ప్రయోజనం దక్కాలి. ఈ చర్యలు కేవలం మాటలకే పరిమితం కాకుండా.. క్షేత్ర స్థాయిలో అమలు జరిగేలా చూడాలి అని ఆయన అన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో రెండురోజులపాటు జరగనున్న సమావేశాల్లో నక్సలిజానికి వ్యతిరేకంగా భవిష్యత్తు కార్యాచరణపై చర్చించడం జరుగుతుంది. ఆ రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తాము అని ఆయన అన్నారు.

## ఇరాన్‌పై అమెరికా దాడిని ఖండించిన కాంగ్రెస్



న్యూఢిల్లీ : శనివారం రాత్రి ఇరాన్ మూడు అణు కేంద్రాలపై అమెరికా జరిపిన దాడిని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఖండించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం, ఇరాన్‌తో చర్చలు కొనసాగించాలన్న అమెరికా ఇచ్చిన పిలుపును అపహాస్యం చేసిందని కాంగ్రెస్ పేర్కొంది. అమెరికా దాడులను మోడీ ప్రభుత్వం ఖండించకపోవడాన్ని కాంగ్రెస్ తీవ్రంగా విమర్శించింది. ఇరాన్‌తో తక్షణమే దౌత్యపరమైన చర్చలు జరపాలని, ఇప్పటివరకు ప్రదర్శించిన దానికంటే.. ఇంకా ఎక్కువ నైతిక ధైర్యాన్ని ప్రదర్శించాలి అని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జి జైరాం రమేష్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ సందర్భంగా మోడీ గాజాలో జరుగుతున్న మారణహోమంపైనా.. మాట్లాడకపోవడం.. మౌనం వహించడం తగదని ఎక్స్ పోస్టులో జైరాం రమేష్ అన్నారు.

# ఇరుకున పడ్డ ఇరాన్!



### పరిమిత ఆప్షన్లతో పట్టుసాధిస్తుందా?
### చైనా, రష్యా ప్రత్యక్షంగా సాయం చేస్తాయా?
### హెజ్‌బొల్లా, హమాస్, హౌతీ, మిలీషియాలు మద్దతిస్తాయా?
### అమెరికా జోక్యంతో ఇరాన్ ముందున్న మెరుగైన మార్గాలెన్ని?

అగ్రరాజ్యం అమెరికా సైతం తమపై కత్తికట్టడంతో ఇప్పుడు ఇరాన్ తాడోపేడో తేల్చుకోవాల్సిన తరుణమొచ్చింది. అయితే ఈ కష్టకాలంలో కాడెత్తేయకుండా కడదాకా తమకు తోడుగా నిలిచే నిజమైన నేస్తలెందరో ఇప్పుడు ఇరాన్ లెక్కబెట్టుకుంటోంది. యుద్ధంలో పైచేయి సాధించేందుకు పనికొచ్చే ప్రత్యామ్నాయాలు ఎన్ని ఉన్నాయో బేరీజువేసుకుంటోంది. ఇజ్రాయెల్, అమెరికాలకు దీటుగా చైనా, రష్యా ఏమేరకు తనకు సైనిక సాయం ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఇస్తాయోనని ఇరాన్ సమీక్ష జరుపుతోంది. హెూర్ముజ్ జలసంధి మీదుగా చమురు నౌకల రాకపోకలను అడ్డుకుంటే తనకు ఒనగూరే లాభమెంతో లెక్కేసుకుంటోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఇరాన్ ముందు ఆప్షన్లు ఎన్ని అనే అంశం ప్రధానంగా అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది.

### హెూర్ముజ్ జలసంధిని ఆపేస్తే?

సముద్రం ద్వారా రావాణా అయ్యే చమురులో దాదాపు 25 శాతం ఈ హెూర్ముజ్ జలసంధి ద్వారానే సరఫరా అవుతోంది. కేవలం 33 కిలోమీటర్ల వెడల్పుండే ఈ జలమార్గం గుండా చమురు, సహజవాయువు రవాణా నౌకలను అడ్డుకుంటే ప్రపంచవ్యాప్తంగా ధరలు పెరిగే ప్రమాదం పొంచి ఉంది. పెట్రోల్, డీజిల్ ధరల మంటలు పైకి ఎగిస్తే ప్రపంచార్థికం దెబ్బతినడం ఖాయం. ఈ భయాలను బూచిగా చూపి తమపై దాడులను ఆపాలని అమెరికా, ఇజ్రాయెల్ కూటమి దేశాలను ఇరాన్ హెచ్చరించే వీలుంది. వేగంగా దూసుకెళ్లే బోట్ల ద్వారా వేలాదిగా మెరైన్ మైన్(సముద్ర మందుపాతర)లను జలసంధి మార్గంలో ఇరాన్ మోహరించిందనే వార్తలు వెలువడ్డాయి. వీటిలో నిజమెంతో ఎవరికీ తెలీదు. అదే నిజమైతే నౌకలు అటు వెళ్లేందుకు వణుకుతాయి.

### పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలపై ముప్పేట దాడి?

అమెరికా భూభాగం నుంచి నేరుగా దాడులు చేయడం కష్టం. పశ్చిమాసియాలో దశాబ్దాలుగా తిష్టవేసి ఏర్పాటుచేసుకున్న సమీప స్థావరాల నుంచే అమెరికా దాడిచేయగలదు. కువైట్, బహ్రెయిన్, ఖతార్, యుఏఈలోని అమెరికా వైమానిక స్థావరాలపై ఇరాన్ మెరుపుదాడులు చేసి ప్రతిదాడులను నిలువరించవచ్చు. ఈ భయంతోనే అమెరికా ఇప్పటికే ఒకటి, రెండు స్థావరాల నుంచి యుద్ధవిమానాలను వేరేచోటుకు తరలించినట్లు ప్రైవేట్ శాటిలైట్ తాజా చిత్రాలతో స్పష్టమైంది. అమెరికా గడ్డపై తమ మద్దతుదారుల ద్వారా పేలుళ్లు జరిపి మారణహోమం సృష్టించే ఛాన్సుంది. అందుకే ఈ విషయంలో అమెరికా ఇప్పటికే అప్రమత్తమై పలు ప్రధాన ప్రాంతాల్లో నిఘాను కట్టుదిట్టంచేసిందని వార్తలొచ్చాయి.

### పెంచిపోషించిన సాయుధ సంస్థల సాయంతో..

గాజాలో హమాస్, లెబనాన్‌లో హెజ్‌బొల్లా, యెమెన్‌లో హౌతీ రెబల్స్, ఇరాక్‌లో మిలీషియా సంస్థలకు ఆర్థిక, ఆయుధసాయం చేసి ఇరాన్ తన పరోక్ష సైన్యంగా తీర్చిదిద్దుకుంది. వీటిని ఒకరంగా ప్రతిఘటన దళంగా పేర్కొంటారు. అయితే 20 నెలలుగా ఇజ్రాయెల్‌తో పోరాడి హమాస్ తన అగ్రనాయకత్వాన్ని కోల్పోయి ఒకరకంగా అలసిపోయింది. హెజ్‌బొల్లా ఉగ్రసంస్థ పోరాడే వీలుంది. ఇరాన్‌తో కలిసి నడుస్తామని మూడ్రోజుల క్రితమే హౌతీ తిరుగుబాటుదారులు ప్రకటించారు. ఎర్రసముద్రంలో విదేశీ చమురు నౌకలు అడ్డుకుంటామని చెప్పారు. ఇరాక్‌లోని మిలీషియా సంస్థలు ఇంతవరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. అయితే మిలీషియాలు, హౌతీలకు డ్రోన్లు, చిన్నపాటి క్షిపణులను ప్రయోగించడంలో నైపుణ్యముంది. వీళ్లు ఇరాన్‌కు తోడు నిలిచే అవకాశముంది.

### చైనా, రష్యాల పరోక్ష సాయం

చైనా ఇప్పటికే కొన్ని చమురునౌకల ముసుగులో కొన్ని ఆయుధాలను ఇరాన్‌కు తరలించి సాయపడినట్లు తెలుస్తోంది. యుద్ధం తీవ్రతరమైతే తమ చిరకాల మిత్రుడు ఇరాన్‌కు సాయంగా రష్యా, చైనాలు ముందడుగు వేసే వీలుంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులను ఇప్పటికే రష్యా అధ్యక్షుడు పుతిన్ తప్పుబట్టారు. ఈ విషయమై ఇటీవలే చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పుతిన్ ఫోన్‌లో మాట్లాడారు.

### అణుకార్యక్రమం ఆగకపోవచ్చా?

యురేనియం శుద్ధి కర్మాగారాలపై ఇజ్రాయెల్, అమెరికా క్షిపణి, బాంబు దాడులు ఇరాన్‌ను అణ్వాయుధం తయారుచేయకుండా మరికొన్ని వారాలు, నెలలు అడ్డుకో గలవుగానీ శాశ్వతంగా ఆపలేవని అంతర్జాతీయ నిపుణులు చెబుతున్నారు. న్యూక్లియర్ సెంటర్లలోకాకుండా వేరేచోట్ల యురేనియంను నిల్వచేస్తే అమెరికా, ఇజ్రాయెల్‌ల పరిస్థితి ఏంటనే అంశం తెరమీదకొచ్చింది. తన దేశ ఉనికి, అస్థిత్వం ప్రశ్నార్థకంగా మారే పరిస్థితే వస్తే ఇరాన్ ఎంతకైనా తెగిస్తుందనే విశ్లేషణల నడుమ ఈ సమరం ఏ దిశలో పయనిస్తుందో ఇప్పుడే ఎవరూ చెప్పలేని పరిస్థితి నెలకొంది.

# ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ ప్రభావం



ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య ప్రస్తుతం జరుగుతున్న యుద్ధం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ సంఘర్షణ కేవలం రెండు దేశాల మధ్య మాత్రమే కాకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, భద్రత, వాణిజ్యంపై గణనీయమైన దుష్పరిణామాలను కలిగి ఉంది. ఈ యుద్ధం కేవలం తాజా ఘర్షణల పర్యవసానం కాదు, ఇది అనేక దశాబ్దాలుగా పాతుకుపోయిన రాజకీయ, మతపరమైన, వ్యూహాత్మక విభేదాల ఫలితం. ఈ రెండు దేశాలు భౌగోళికంగా పక్కపక్కన లేనప్పటికీ, వాటి మధ్య వైరం పశ్చిమ ఆసియా భౌగోళిక రాజకీయాలకు కీలకమైనది. ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధం భారత ఆర్థిక వ్యవస్థపై అనేక విధాలుగా ప్రభావం చూపుతున్నది. ముఖ్యంగా, భారత్ ఇంధన అవసరాల కోసం దిగుమతులపై ఎక్కువగా ఆధారపడి ఉన్నందున ఈ యుద్ధం కీలక పరిణామాలకు దారితీస్తుంది. భారత్ తన చమురు అవసరాలలో దాదాపు 85% దిగుమతులపై ఆధారపడి ఉంది. హార్ముజ్ జలసంధిలో రవాణాకు అంతరాయం ఏర్పడితే ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా భారతదేశంలో ముడి చమురు ధరలు భారీగా పెరుగుతాయి. చమురు ధరలు పెరిగితే, పెట్రోల్, డీజిల్, ఎల్‌పిజి, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్(ఎటిఎఫ్) వంటి ఇంధన ధరలు కూడా పెరుగుతాయి. ఇది ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. దిగుమతి బిల్లు పెరిగి, రూపాయి విలువ బలహీనపడే అవకాశం ఉంది. ఇంధన ధరలు పెరగడం వల్ల రవాణా ఖర్చులు పెరుగుతాయి. ఇది నిత్యావసర వస్తువులతో సహా అన్ని వస్తువుల ధరల పెరుగుదలకు దారితీస్తుంది. దిగుమతి చేసుకునే వస్తువుల ధరలు కూడా పెరుగుతాయి. ఇది సాధారణ ప్రజల కొనుగోలు శక్తిని తగ్గిస్తుంది. ఇజ్రాయెల్‌కు ఆసియాలో భారతదేశం రెండో అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. బాస్మతి బియ్యం, వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు వంటి వస్తువులను భారత్ ఇజ్రాయెల్‌కు ఎగుమతి చేస్తుంది. యుద్ధం వాణిజ్యాన్ని ప్రభావితం చేస్తుంది. మధ్యప్రాచ్య దేశాలకు భారతదేశం చేసే ఎగుమతుల కోసం బీమా ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. ఇది భారతీయ ఎగుమతిదారులను ప్రభావితం చేస్తుంది. ఎర్ర సముద్రం గుండా వాణిజ్య మార్గాల్లో అంతరాయం ఏర్పడితే, షిప్పింగ్ ఖర్చులు, డెలివరీ సమయాలు పెరుగుతాయి. ఇది అంతర్జాతీయ సరఫరా గొలుసులను దెబ్బతీస్తుంది. మధ్యప్రాచ్యంలో భౌగోళిక రాజకీయ అనిశ్చితి పెరిగే కొద్దీ, ప్రపంచ స్టాక్ మార్కెట్లలో ఒడిదొడుకులు పెరుగుతాయి. భారతీయ స్టాక్ మార్కెట్లు కూడా దీనికి మినహాయింపు కాదు. పెట్టుబడిదారులు అనిశ్చితి సమయంలో బంగారం వంటి 'సురక్షిత ఆశ్రయం' ఆస్తులలో పెట్టుబడులు పెడతారు. ఇది స్టాక్ మార్కెట్ల నుండి నిధులను మళ్లిస్తుంది. అనిశ్చితి పరిస్థితులలో విదేశీ పెట్టుబడిదారులు భారత్ నుండి తమ పెట్టుబడులను ఉపసంహరించుకోవచ్చు. మధ్యప్రాచ్యంలో ఉన్న భారతీయ కార్మికుల భద్రత, వారి స్వదేశానికి తిరిగి వచ్చే అవకాశం కూడా ఒక ఆందోళన కలిగించే అంశం. భారత్‌కు ఇజ్రాయెల్, ఇరాన్ రెండింటితోనూ మంచి సంబంధాలు ఉన్నాయి. ఇజ్రాయెల్‌తో రక్షణ, సాంకేతిక, వ్యవసాయ రంగాలలో సహకారం ఉంది. ఇరాన్ నుండి గతంలో పెద్ద ఎత్తున చమురును దిగుమతి చేసుకునేది, ఆంక్షలు ఉన్నప్పటికీ వారితో సంబంధాలను కొనసాగిస్తోంది. ఈ పరిస్థితులలో ఏ వైపు మొగ్గు చూపినా దౌత్యపరమైన సవాళ్లు ఎదురవుతాయి. ఇరాన్- ఇజ్రాయెల్ యుద్ధం పశ్చిమ ఆసియాకు తీవ్ర అస్థిరత, ఆర్థిక సంక్షోభం, మానవతా సవాళ్లను తెచ్చిపెడుతుంది. ఈ సంక్షోభాన్ని పరిష్కరించడంలో, నియంత్రించడంలో అమెరికా పాత్ర కీలకమైనది. అయితే అది ఇజ్రాయెల్ భద్రతకు తన నిబద్ధతను, ప్రాంతీయ స్థిరత్వాన్ని కొనసాగించాల్సిన అవసరం మధ్య సమతుల్యతను సాధించాల్సి ఉంటుంది. అదే సమయంలో ఈ యుద్ధం భారతదేశానికి ఆర్థికంగా గణనీయమైన సవాళ్లను ఎదుర్కొనేలా చేస్తుంది. ఇంధనభద్రత, ద్రవ్యోల్బణ నియంత్రణ, వాణిజ్య మార్గాల భద్రత వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాల్సి ఉంటుంది.

# 1.26 లక్షల.. సర్వే నంబర్ల మాయంపై భూభారతి సదస్సుల్లో రైతుల ఫిర్యాదు

### సర్వే నంబర్లు గాయబ్!
### 8 లక్షల దరఖాస్తుల్లో ఈ తరహావి 15%
### ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చిన తర్వాత ఆన్‌లైన్‌లో నమోదు కాని వైనం
### సాదాబైనామాల కింద రిజిస్ట్రేషన్లు కోరిన వారు 2.42 లక్షలు

హైదరాబాద్: ఒకటి కాదు...రెండు కాదు.. రాష్ట్రంలోని వ్యవసాయ భూములకు సంబంధించిన లక్షకు పైగా సర్వే నంబర్లు గల్లంతయ్యాయి. పాత రికార్డుల్లో ఉన్నా కొత్త రికార్డుల్లోకి ఇవి ఎక్కలేదు. ధరణికి ముందున్న మాన్యువల్ రికార్డుల్లో నమోదైన ఈ సర్వే నంబర్లన్నీ ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చిన తర్వాత ఆన్‌లైన్‌లో నమోదు కాలేదు. దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న తమ భూముల సర్వే నంబర్లు కనిపించకపోవడంతో ఆయా సర్వే నంబర్లలో భూమి ఉన్న రైతాంగం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. ఇప్పటికే పలుమార్లు దరఖాస్తులు చేసుకున్నా ఫలితం లేకపోవడం, సమస్యకు పరిష్కారం లభించకపోవడంతో ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన భూభారతి సదస్సుల్లో ఈ రైతులందరూ మరోమారు దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రాష్ట్రంలోని 561 మండలాల్లో ఉన్న 10,239 రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించిన ఈ సదస్సుల్లో మొత్తం 8,00,999 దరఖాస్తులు రాగా, అందులో తమ భూముల సర్వే నంబర్లు మిస్సయ్యాయంటూ ఏకంగా 1,26,028 దరఖాస్తులు రావడం గమనార్హం. మొత్తం దరఖాస్తుల్లో 15 శాతం సర్వే నంబర్ల మిస్సింగ్ దరఖాస్తులే కావడం గమనార్హం. రెవెన్యూ రికార్డులకు సంబంధించి కీలకమైన, భూమి గుర్తింపు సంఖ్య అయిన సర్వే నంబరే లేకుండా పోవడంపై రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది.

### మొత్తం 8 లక్షలకు పైమాటే

రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం పేరిట ధరణి పోర్టల్




అమల్లోకి వచ్చి నాలుగేళ్లు దాటిపోయింది. ఆ పోర్టల్‌ను రద్దు చేసి భూభారతి అమల్లోకి తెచ్చి కూడా రెండు నెలలయింది. కానీ రాష్ట్ర రైతాంగం చేతిలో ఉన్న వ్యవసాయ భూములకు సంబంధించి ఇంకా లెక్కలేనన్ని సమస్యలు మిగిలి ఉన్నాయని భూభారతి సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. గ్రామస్థాయిలో జరిగిన ఈ సదస్సుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 8 లక్షలకు పైగా వినతులు రావడం గమనార్హం. ఇందులో ఎక్కువగా సాదా బైనామాల రిజిస్ట్రేషన్ల దరఖాస్తులు వచ్చాయి. మొత్తం దరఖాస్తుల్లో 30 శాతం దరఖాస్తులు ఇవే కావడం గమనార్హం. కాగా సాదా బైనామాల క్రమబద్ధీకరణకు అవసరమైన నిబంధనలను భూభారతి చట్టంలో పెట్టినా..ఈ అంశం కోర్టులో పెండింగ్ ఉండడంతో అవి రెగ్యులరైజ్ చేసేందుకు వీలు కాలేదు. కోర్టులో కేసు ముగిసిన తర్వాత ఆగస్టు నెలలో వీటన్నింటినీ పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఆ తర్వాత సర్వే నంబర్ల మిస్సింగ్, అసైన్డ్ భూములకు సంబంధించిన రికార్డుల సమస్యలు, ఆ భూములను తమకు క్రమబద్ధీకరించాలంటూ వచ్చిన దరఖాస్తులే ఎక్కువగా ఉన్నాయి. అసైన్డ్ భూముల రెవెన్యూ రికార్డులకు సంబంధించి 90 వేలకు పైగా దరఖాస్తులు రాగా, ఆ భూములను తమకు రిజిస్ట్రేషన్ చేయాలంటూ మరో 50 వేల దరఖాస్తులు వచ్చాయి. ఆ తర్వాత వారసత్వం (విరాసత్) ద్వారా వచ్చిన భూమిని భాగస్వామ్య పంపకం చేయాలంటూ ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయి. అయితే భూభారతి పోర్టల్ ద్వారా ఈ భాగస్వామ్య పంపకాలకు అవకాశం కల్పించలేదని రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి. ఇక మ్యుటేషన్ పెండింగ్/కోర్టు కేసులు, డిజిటల్ సంతకం పెండింగ్, విస్తీర్ణంలో తేడాలు.. ఇలా రెవెన్యూ రికార్డులకు సంబంధించి 13 రకాలు, ఇతర సమస్యలకు సంబంధించిన 17 రకాల దరఖాస్తులు ఇటీవల జరిగిన భూభారతి సదస్సుల్లో రావడం గమనార్హం. మొత్తం దరఖాస్తుల్లో 3.2 లక్షలు ఇప్పటికే ఆన్‌లైన్‌లో నమోదు కాగా మిగిలిన దరఖాస్తులను కూడా నమోదు చేసే పనిలో రెవెన్యూ యంత్రాంగం నిమగ్నమైంది.

### ఖమ్మంలో ఎక్కువ..మేడ్చల్‌లో తక్కువ

జిల్లాల వారీగా పరిశీలిస్తే అత్యధికంగా ఖమ్మం జిల్లా రైతాంగం ఎక్కువగా భూమి సమస్యలు ఎదుర్కొంటున్నట్టు భూభారతి సదస్సుల్లో వచ్చిన గణాంకాలు చెబుతున్నాయి. ఈ జిల్లాలో అత్యధికంగా 67,378 దరఖాస్తులు రాగా, ఆ తర్వాత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 61,145 దరఖాస్తులు వచ్చాయి. అంటే ఒక్క ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే 1.28 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. మొత్తం వచ్చిన 8 లక్షల దరఖాస్తుల్లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచే 15 శాతం కంటే ఎక్కువ దరఖాస్తులు రావడం గమనార్హం. ఆ తర్వాత వరంగల్ (54,933), భూపాలపల్లి (48,651), సూర్యాపేట (44,501), సిద్దిపేట (42,639), నల్లగొండ (42,161) జిల్లాల్లో ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయి. ఇక అత్యల్పంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 2,857 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. 10 వేల కంటే తక్కువ దరఖాస్తులు వచ్చిన జిల్లాల్లో ఆసిఫాబాద్ (3,712), మహబూబ్‌నగర్ (9,610), నారాయణపేట (4,052), రాజన్న సిరిసిల్ల (6,965), వనపర్తి (7,615) ఉన్నాయి.

### ఆగస్టు 15 నాటికి సమస్యల నుంచి విముక్తి

భూభారతి సదస్సులను చాలా పకడ్బందీగా నిర్వహించాం. అధికారులే గ్రామాలకు వెళ్లి, ప్రజలకు ఒకరోజు ముందే దరఖాస్తులు ఇచ్చి, అన్ని వివరాలను తీసుకున్నారు. రూపాయి ఖర్చు లేకుండా రైతులు తమ భూ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసుకునే అవకాశాన్ని కల్పించడం సంతోషంగా ఉంది. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ చేసిన పాపాలకు, ధరణి తెచ్చిన కష్టాలకు భూభారతి సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల సంఖ్య నిదర్శనం. ధరణిని బంగాళాఖాతంలో కలిపేశాం. ఇప్పుడు రైతుల సమస్యల పరిష్కారమే మా ముందున్న తక్షణ కర్తవ్యం. ఆగస్టు 15 నాటికి తెలంగాణ రైతాంగాన్ని భూ సమస్యల నుంచి విముక్తులను చేస్తాం.

## ఐదు నెలల గరిష్టాన్ని తాకిన చమురు ధరలు



సింగపూర్ : ఇరాన్ అణుకేంద్రాలపై ఇజ్రాయిల్, అమెరికా దాడుల తర్వాత సోమవారం చమురు ధరలు అత్యధిక స్థాయికి పెరిగాయి. జనవరి తర్వాత ఐదు నెలల గరిష్టాన్ని తాకాయి. బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్‌లో బ్యారెల్‌కు 1.92 డాలర్లు లేదా 2.49 శాతం పెరిగి 78.93డాలర్లకు చేరుకుంది. అమెరికా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ ధర 1.89 డాలర్లు లేదా 2.56శాతం పెరిగి 75.73డాలర్లకు చేరుకుంది. రెండు సంస్థలు సెషన్ ప్రారంభంలో 3శాతం కంటే ఎక్కువ పెరిగి వరుసగా 81.40డాలర్లు మరియు 78.40డాలర్లకు చేరుకున్నాయి. ఇరాన్ ప్రధాన అణు కేంద్రాలను ధ్వంసం చేసినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వారాంతంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇరాన్ ఒపెక్‌లో మూడవ అతిపెద్ద ముడి చమురు ఉత్పత్తిదారుగా ఉంది. దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ ప్రపంచ వ్యాప్తంగా ముడి చమురు సరఫరాలో ఐదవ వంతుగా ఉన్న హార్ముజ్ జలసంధిని మూసివేసింది. జలసంధిని మూసివేసే చర్యను ఇరాన్ పార్లమెంట్ ఆమోదించిందని స్థానిక మీడియా వెల్లడించింది. దీంతో చమురు ధరలు పెరగవచ్చని మార్కెట్ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చమురు మౌలిక సదుపాయాలకు నష్టం కలిగించే ప్రమాదాలు చాలా రెట్లు పెరిగాయని స్పార్టా కమోడిటీస్ సీనియర్ విశ్లేషకులు జున్ గో%ఎ% పేర్కొన్నారు. కీలక జలమార్గం ద్వారా చమురు ప్రవాహాన్ని ఒక నెలపాటు సగానికి తగ్గించినట్లయితే బ్రెంట్ బ్యారెల్‌కు 110 డాలర్ల వద్ద గరిష్ట స్థాయికి చేరుకోవచ్చని మరియు తదుపరి 11 నెలల పాటు 10శాతం తగ్గుదల ఉండవచ్చని గోల్డ్‌మన్ సాచ్స్ పేర్కొన్నారు.

## మంత్రివర్గ ఉపసంఘం కీలక నిర్ణయం

## అమరావతిలో 10 సంస్థలకు భూ కేటాయింపులు



**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపుల కోసం ఏర్పాటైన మంత్రి వర్గ ఉప సంఘం భేటీ అయ్యింది. 16 అంశాలను అజెండాలో చేర్చగా..అందులో 12 అజెండాలకు అమోదం తెలిపింది. ఇవాళ సమావేశంలో 10 సంస్థలకు కొత్తగా భూ కేటాయింపులకు అమోదం తెలపగా, మరో రెండు సంస్థలకు గడువు పొడిగించారు. ప్రస్తుతం అమరావతిలో టెండర్లు దక్కించుకున్న అన్ని సంస్థలు పనులు ప్రారంభించాయని..ప్రస్తుతం 10 వేల మంది కార్మికులు పని చేస్తున్నట్లు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ప్రకటించారు. అమరావతిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపుల కోసం ఏర్పాటైన మంత్రి వర్గ ఉప సంఘం సమావేశం అయ్యింది. మంత్రి నారాయణతో పాటు భరత్ హాజరుకాగా.. జూమ్ ద్వారా మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్ హజరయ్యారు. 2014- 19 కాలంలో రాజధాని లో భూములు కేటాయించిన సంస్థల్లో నాలుగు సంస్థలకి కొనసాగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. సెంటర్ బ్యూరో ఆఫ్ ఇన్విస్టిగేషన్‌కు రెండు ఎకరాలు కేటాయింపు. జుయాలజీకల్ ఆఫ్ సర్వే సంస్థకు రెండు ఎకరాలు,స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ కు ఐదు ఎకరాలు,ఆంధ్రప్రదేశ్ కోపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ కు మూడు ఎకరాలు.. ఈ నాలుగు సంస్థలకు గతంలో కేటాయించిన భూ కేటాయింపులను మరోసారి కొనసాగించాని అమోదం తెలిపింది. 2014-19లో భూములు కేటాయించిన గెయిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, అంబికా అగర్‌బత్తి కి అనుమతుల రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు రెండు ఎకరాలు, ఏపీ గ్రామీణ బ్యాంక్‌కు రెండు ఎకరాలు,సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 0.4 ఎకరాలు, ఇంటిలిజెన్స్ బ్యూరో కి 0.5 ఎకరాలు, బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్‌కి 0.5 ఎకరాలు చొప్పున కొత్తగా ఆరు సంస్థలకు భూ కేటాయింపులు చేస్తూ సబ్ కమిటి నిర్ణయం తీసుకుంది.

## గుజరాత్‌లో ఆప్, కేరళలో కాంగ్రెస్ విజయం



**న్యూఢిల్లీ,:** దేశ వ్యాప్తంగా నాలుగు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఉప ఎన్నికల ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. గుజరాత్, కేరళ, పంజాబ్, పశ్చిమ బెంగాల్‌లో జరిగిన అసెంబ్లీ ఉప ఎన్నికల ఫలితాలు వచ్చాయి. గుజరాత్‌లో రెండు స్థానాలకు బైపోల్స్ జరిగాయి. విశావదర్, కడి రెండు స్థానాలకు కౌంటింగ్ నిర్వహించారు. తాజా ఫలితాల్లో బీజేపీ ఒకటి, ఆమ్ ఆద్మీ పార్టీ ఒక్కొక్క స్థానాన్ని గెలుచుకున్నాయి. ఇక కేరళలోని నీలంబర్ స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. పంజాబ్‌లోని లూథియానా వెస్ట్, పశ్చిమ బెంగాల్‌లోని కలిగంజ్ స్థానాల్లో అధికార పార్టీ అభ్యర్థులు ముందంజలో ఉన్నారు. ఈ నాలుగు రాష్ట్రాల్లో జూన్ 19న పోలింగ్ జరిగింది. సోమవారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమైంది. కౌంటింగ్ ప్రారంభమైన దగ్గర నుంచి ఆయా పార్టీల అభ్యర్థులు విజయం దిశగా సాగిపోయారు. విశావదర్‌లో ఆప్ అభ్యర్థి గోపాల ఇటాలియా విక్టరీ సాధించగా.. కడిలో బీజేపీ అభ్యర్థి రాజేంద్ర చావ్డా విజయం సాధించారు. ఇక కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ నిలంబూర్ నియోజకవర్గంలో విజయం సాధించింది. ఇక భారత ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్ ప్రకారం అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్.. లూథియానా వెస్ట్‌లో కూడా ముందంజలో ఉంది. ఇక మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్.. కాలిగంజ్‌లో విజయం దిశగా వెళ్తోంది. గుజరాత్, పశ్చిమ బెంగాల్, పంజాబ్‌లలో ఒక్కొక్క స్థానంలో ప్రస్తుత శాసనసభ్యులు మరణించగా.. కేరళ, గుజరాత్‌లో ఇద్దరు శాసనసభ్యులు రాజీనామా చేయడంతో ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. కేరళలోని నిలంబూర్ అసెంబ్లీ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ విజయం సాధించడంపై వయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ హర్షం వ్యక్తం చేశారు. ఆర్యదాన్ షౌకత్‌ను ప్రియాంక అభినందించారు. యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) దార్శనికతపై నమ్మకం ఉంచినందుకు నిలంబూర్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల మద్దతుతో ఆర్యదాన్ షౌకత్ పార్టీని ముందుకు నడిపించగలదని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక గుజరాత్‌లో ఆప్ విజయం సాధించడం పట్ల ఆప్ సీనియర్ నేత మనీష్ సిసోడియా హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం కార్యకర్తల మనోధైర్యాన్ని పెంచుతుందన్నారు. ఇక పంజాబ్‌లో కూడా విజయానికి దగ్గరగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇది ప్రతి కార్యకర్తకు సంతోషకరమైన విషయంగా తెలిపారు.

## పేదలు అన్న ప్రేమ లేదు.. ఆడబిడ్డలు అన్న ఇంగితం లేదు



**అమరావతి,:** తెలంగాణలో పేదల ఇళ్లపై, పోడు భూములపై బుల్డోజర్ల దాడులు కొనసాగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. హైదరాబాద్‌లోని పేదల ఇండ్లు కూల్చడం తర్వాత, ఇప్పుడు ఆదివాసీల పోడు భూములపైనా దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ట్విటర్ వేదికగా స్పందించిన కేటీఆర్, "పేదలపైనా, అడవులపైనా ఇప్పుడు బుల్డోజర్లు దాడి చేస్తున్నాయి. పోడు భూముల్లో వ్యవసాయం చేసి జీవిస్తున్న ఆదివాసీలపై పోలీసులు దాడి చేయడం అమానుషం" అని పేర్కొన్నారు. ప్రభుత్వానికి పేదల పట్ల మానవత్వం లేదు, ఆడబిడ్డల పట్ల కనికరం లేదు అని వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేకపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు వాటిని మరిపించేందుకు బలవంతపు చర్యలకు దిగుతోందని కేటీఆర్ ఆరోపించారు. "హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో హైదరాబాద్‌లో పేదల ఇండ్లను కూల్చడం మొదలై.. పరిశ్రమల పేరుతో లగచర్ల, దిలావర్‌పూర్, పెద్ద ధన్వాడ, చారగొండ, సిరసనగండ్లలో రైతుల భూములపైనా దాడులు జరుగుతున్నాయి'' అని చెప్పారు. పట్నం, పల్లె తేడా లేకుండా బుల్డోజర్లను పంపి ప్రజలను బెదిరించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా మారిందని కేటీఆర్ ఆగ్రహించారు. "ఇది కేవలం భూసేకరణ కాదు.. ప్రజల జీవనాధారాలపై కక్షసాధింపు చర్యలు. పేదల మీద కూల్చే, కాల్చే విధానాలే కాంగ్రెస్ పాలనకు గుర్తుగా మారుతున్నాయి" అని విమర్శించారు.

# బాహుబలి బాంబు





## అత్యంత ఎత్తు నుంచి అమితమైన వేగంతో దూసుకొచ్చే బంకర్ బస్టర్‌బాంబు

ఎప్పుడెప్పుడా అని ఇజ్రాయెల్ ఎంతో ఆశగా ఎదురుచూసినా బంకర్ బస్టర్ బాంబులను అమెరికా మోసుకొచ్చింది. అనుకున్న లక్ష్యాలపై అమాంతం పడేసింది. పర్వతప్రాంతాన్ని పిండిముద్దలా బద్దలుకొట్టింది. అత్యంత పటిష్టమైన కఠినశిలలను సైతం తునాతునకలు చేసే వేల కేజీల బరువైన భారీ బాంబులతో ఇరాన్ అణుకేంద్రాలపై భీకర దాడులుచేసిన అమెరికా బీ-2ఏ స్పిరిట్ స్టెల్త్ బాంబర్ విమానాల గురించి, అవి ప్రయోగించిన భారీ బంకర్ బస్టర్ బాంబుల గురించే ఇప్పుడంతా మాట్లాడుకుంటున్నారు. భూతలం మీది లక్ష్యాలను తునాతునకలుచేసే బాంబులను ప్రయోగించడం సర్వసాధారణం. కానీ ఇలా భూగర్భంలోని లక్ష్యాలను సైతం అలవోకగా ఛేధించి ఛిన్నాభిన్నంచేయగల శక్తివంతమైన పేలుడు ఆయుధాన్ని అమెరికా ఇటీవలికాలంలో ఎప్పుడూ ప్రయోగించలేదు. మిత్రదేశానికి సాయంగా ఇరాన్ యుద్ధంలో అడుగుపెట్టిన తొలిరోజే భారీబాంబులతో యుద్ధాన్ని అమెరికా కొత్త మలుపు తిప్పింది.

### బాంబు బరువు 13,600 కిలోలు

ఇరాన్‌లోని ఫోర్డో, నతాంజ్, ఇస్ఫహాన్ యురేనియం శుద్ధికర్మాగారాలపై ప్రయోగించిన జీబీయూ-57 ఏ/బీ మ్యాసివ్ ఆర్డ్‌నెన్స్ పెనిట్రేటర్(ఎంఓపీ) గైడెడ్ బాంబు బరువు ఏకంగా 13,600 కిలోలు. ఒక్కో బాంబు ఖరీదు రూ.170 కోట్లు. భూమిలోపల మరింత లోతుల్లో నిర్మించిన బంకర్లు, సొరంగాలను భూస్థాపితం చేయడమే లక్ష్యంగా అమెరికా వైమానికదళం కోసం ఈ బాంబులను రూపొందించారు. ఒక గది పరిమాణంలో పిండిముద్దపై ఎంతపెద్ద రాయి పడేస్తే అంతలోతుకు అది వెళ్తుందికదా. అలాగే ఎంత భారీ బరువైన బాంబును పడేస్తే తొలుత అది అంతలోతుకు వెళ్తుంది. తర్వాత అది పేలుతుంది. అత్యంత లోతుల్లోకి చేరేందుకు అనువుగా ఈ బాంబును అత్యంత ఎత్తులోంచి జారవిడుస్తారు. అడ్డంగా పడిపోకుండా నిటారుగా, బాణంలాగా భూమికి గుచ్చుకునేలా బాంబు కొనకు జీపీఎస్ ట్రాకర్ అమర్చుతారు.

### మెరుపువేగంతో దూసుకొచ్చి..

ఈ బాంబు పొడవు 20 అడుగులు. మొత్తం బాంబు బరువులో 80 శాతం బాడీ బరువే ఉంటుంది. మొత్తం వార్‌హెడ్‌లో కేవలం 20 శాతం మాత్రమే పేలుడుపదార్థం ఉంటుంది. తొలుత ఎక్కువ లోతుల్లోకి వెళ్లాలనే ఉద్దేశ్యంతో ఇలా దీనిని డిజైన్‌చేశారు. నేలను తాకినప్పుడు బయటిపొర ధ్వంసంకాకుండా ఉండేందుకు అత్యంత పటిష్టమైన ఫెర్రో-కోబాల్ట్ లోహమిశ్రమ కవచాన్ని అమర్చుతారు. చాలా లోతుకు వెళ్లాలంటే మరింత వేగంగా కిందకు పడాలి. అందుకోసం ఇది సూపర్‌సోనిక్ వేగంతో కిందకు దూసుకొస్తుంది. బరువు, వేగం, దిశ ఇలా అన్ని కలిసి దీనిని అత్యంత శక్తివంతమైన ఆయుధంగా మార్చేశాయి. .

### ఆగకుండా 61 మీటర్లు చొచ్చుకెళ్లి..

అత్యంత కఠినమైన శిలాప్రాంతంపై పడినా ఇది ఖచ్చితంగా 61 మీటర్ల లోతు అంటే 200 అడుగుల లోతు వరకు వెళ్లగలదు. అక్కడ ఇది పేలి ఆ ప్రాంతం మొత్తాన్ని నామరూపాల్లేకుండా తునాతు నకలు చేస్తుంది. అయితే ఆ లోతులో అణుకేంద్రంలేకుంటే ఎలా అనే సందేహం రావొచ్చు. మొదటి బాంబు పేలిన చోటే అత్యంత ఖచ్చితంగా మరో బాంబును పడేస్తారు. అది పేలి మరింత లోతు వరకు భూమిని పెకలించివేసి పెను విస్ఫోటనం సృష్టిస్తుంది. అలా అవసరమైనన్ని బాంబులను ఒకేచోట ఒకదాని వెంట మరోటి పడేసి లక్ష్యాన్ని ఎలాగైనా బద్దలుకొడతారు. కొత్తింటి కోసం బోరు వేసినప్పుడు ఉక్కు కేసింగ్‌లు ఎలాగైతే ఒకదాని వెంట మరోటి జతచేస్తూ రంధ్రం లోతును పెంచుకుంటూ పోతారో యుద్ధంవేళ ఈ బాంబులతో అలా భూగర్భ నిర్మాణాలను నాశనంచేసే దాకా ఒకేచోట బాంబులను ప్రయోగిస్తారు. ఆదివారం అమెరికా జీబీయూ-57 ఏ/బీ మ్యాసివ్ ఆర్డ్‌నెన్స్ పెనిట్రేటర్(ఎంఓపీ) బాంబు ఇదే పనిచేసింది.

### బాంబుకు తగ్గ విమానం

ఇంతటి బరువైన బాంబులను అలవోకగా మోస్తూ అత్యంత ఎత్తుల్లో ప్రయాణించగల సామర్థ్యమున్న బాంబర్‌విమానానికి మాత్రమే ఇంతటి సత్తా ఉంటుంది. అమెరికా అమ్ము ల పొది లోని బీ-2 స్పిరిట్ స్టెల్త్ బాంబర్ విమా నం మాత్ర మే ఈ పనిచేయగలదు. అందుకే ట్రంప్‌సేన వీటిని కదనరంగంలో మొహరించి ఇరాన్ అణుక్షేత్రాలపై మెరుపుదాడులు చేయించింది. బాంబులను అమర్చకముందు ఈ స్టెల్త్ విమానం బరువు ఏకంగా 71,000 కేజీలు. ఇది ఒకేసారి రెండు ఎంఓపీ బాంబులను మోసుకెళ్లగలదు. ఒక్కో విమానం ఖరీదు ఏకంగా రూ.18,000 కోట్లు. ఈ విమానాన్ని నార్త్‌రోప్ గ్రూమ్మన్ అనే ఆయుధ తయారీసంస్థ తయారుచేసి అమెరికా ఆర్మీకి విక్రయించింది. ఈ విమానం ఎక్కడా ఆగకుండా ఏకధాటిగా 11,000 కిలోమీటర్లు ప్రయాణించగలదు. మార్గమధ్యంలో ఇంధనాన్ని గాల్లోనే నింపుకుంటే మరో 7,500 కి.మీ.లు ప్రయాణించి బాంబులేస్తుంది.

# 25నిమిషాల్లో 'ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్'

## ఇరాన్ అణు కేంద్రాలపై 14 బంకర్-బస్టర్ బాంబులు జారవిడిచాం

## అమెరికా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్ జనరల్ కెయినీ వెల్లడి




వాషింగ్టన్: ఇరాన్ అణు కేంద్రాలే లక్ష్యంగా చేపట్టిన 'ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్' విజయవంతమైందని అమెరికా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్ జనరల్ డేనియల్ కెయినీ చెప్పారు. ఈ మొత్తం ఆపరేషన్ కేవలం 25 నిమిషాల్లోనే ముగిసిందని తెలిపారు. ఆయన ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. తమ సైన్యానికి ఇరాన్‌లో గగన తల రక్షణ వ్యవస్థ నుంచి ఎలాంటి ప్రతిఘటన ఎదురు కాలేదని, ఆపరేషన్ పూర్తయిన వెంటనే తమ విమానాలు క్షేమంగా తిరిగివచ్చా యని స్పష్టం చేశారు. ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్‌లో ఏడు స్టెల్త్ బి-2 బాంబర్లు పాల్గొన్నాయని తెలిపా రు. ఈ బాంబర్లు 14 భారీ ఆర్డినెన్స్ పెనెట్రేటర్ బాంబులను(బరువు 13,600 కిలోలు) ఫోర్డో, నతాంజ్ అణు కేంద్రాలపై జారవిడిచాయని పేర్కొన్నారు. అలాగే టోమాహాక్ క్షిపణులు ఇస్ఫహాన్ అణు కేంద్రాన్ని ధ్వంసం చేశాయని వివరించారు.

### ఏడు బి-2 స్పిరిట్ బాంబర్లు

"2001 సెప్టెంబర్ 11 దాడుల తర్వాత బి-2 స్టెల్త్ బాంబర్లు ఈ స్థాయిలో భారీ ఆపరేషన్‌లో పాల్గొనడం ఇదే మొదటిసారి. మిస్సోరీ నుచి బాంబర్లు బయలుదేరాయి. అమె రికా కాలమానం ప్రకారం శనివారం సాయంత్రం 6.40 గంటలకు మూడు అణు కేంద్రాలపై దాడులు మొదల య్యాయి. 7.05 గంటలకు మా విమానాలు ఇరాన్ గగనతలం నుంచి బయటకు వచ్చేశాయి. 14 బంకర్-బస్టర్ బాంబులు, 24కుపైగా టోమాహాక్ క్షిపణులు ప్రయో గించాం. పశ్చిమాసి యాలో ఇటీవల ఉద్రిక్తతలు ప్రారంభమైన అనంతరం ఇరాన్‌పై మా అతిపెద్ద దాడి ఇదే. ఏడు బి-2 స్పిరిట్ బాంబర్లతో విరుచుకుపడ్డాం. ఒక్కోదాంట్లో ఇద్దరు సిబ్బంది ఉన్నారు. నిశ్శబ్దంగా వెళ్లి పని పూర్తి చేసుకొని వచ్చారు.

### కొద్దిమందికే తెలుసు

ఇరాన్‌పై ఆపరేషన్ గురించి అమెరికా ప్రభుత్వ ముఖ్యుల్లో, సైనిక వ్యూహకర్తల్లో చాలా కొద్దిమందికే తెలుసు. అమెరికా జలాంతర్గామి నుంచి ఇస్ఫహాన్ అణు కేంద్రంపై 24కుపైగా టోమాహాక్ ల్యాండ్ అటాక్ క్రూయిజ్ మిస్సైళ్లు ప్రయోగించాం. ఉపరితలంపైనున్న మౌలిక సదుపాయాలను నేలమట్టం చేశాం. సాయంత్రం 6.40 గంటలకు బి-2 బాంబర్లు రెండు భారీ బంకర్-బస్టర్ బాంబులను ఫోర్డో న్యూక్లియర్ సైట్‌పై జారవిడిచాయి. మిగిలిన బాంబర్లు వాటి లక్ష్యాలను విజయవంతంగా ఛేదించాయి. చివరి దాడి ఇస్ఫహాన్‌పై టోమాహాక్ క్షిపణితో జరిగింది. రాత్రి 7.05 గంటల కల్లా ఆపరేషన్ ముగిసింది. ఇరాన్‌కు చెందిన సర్ఫేస్-టు-ఎయిర్ క్షిపణి వ్యవస్థ మా యుద్ధ విమానాల రాకను గుర్తించలేదు" అని డాన్ కెయినీ వివరించారు.

### ఆపరేషన్ విజయవంతం: పీట్ హెగ్సెత్

ఇరాన్‌పై 'ఆపరేషన్ మిడ్‌నైట్ హామర్' పూర్తిస్థాయిలో విజయవంతమైందని అమెరికా రక్షణ శాఖ మంత్రి పీట్ హెగ్సెత్ స్పష్టంచేశారు. మూడు ఇరాన్ అణు కేంద్రాలు నాశనమయ్యాయని అన్నారు. ఇరాన్ అణ్వయుధాలు దక్కించుకోవడానికి వీల్లేదని డొనాల్డ్ ట్రంప్ మొదటనుంచీ చెబుతూనే ఉన్నారని గుర్తుచేశారు. ఇరాన్‌తో యుద్ధాన్ని తాము కోరుకోవడం లేదన్నారు. ఇరాన్ ప్రభుత్వం చర్చలకు ముందుకు వస్తుందని భావిస్తున్నట్లు అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ చెప్పారు. చర్చలకు ఇరాన్‌ను ఒప్పించాలంటూ డొనాల్డ్ ట్రంప్ తన ప్రభుత్వ యంత్రాంగాన్ని ఆదేశించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్‌లో ఇప్పటివరకు 430 మంది మరణించారని, 3,500 మంది గాయపడ్డారని ఇరాన్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని నౌర్‌న్యూస్ వెల్లడించింది. ఇరాన్ దాడుల్లో ఇజ్రాయెల్‌లో 24 మంది మృతిచెందారని, 1,272 మంది గాయపడ్డారని స్థానిక అధికారులు తెలిపారు.

### ఏమిటీ టోమాహాక్ క్షిపణులు?

అమెరికా నావికా దళంలో కీలకమైనవి బీజీఎం-109 టోమాహాక్ ల్యాండ్ అటాక్ లాంగ్‌రేంజ్ మిస్సైళ్లు. యుద్ధనౌకలు, జలాంతర్గాముల నుంచి వీటిని అన్ని రకాల వాతావరణ పరిస్థితుల్లో భూఉపరితలంపైనున్న లక్ష్యాలపై ప్రయోగించవచ్చు. 1970వ దశకంలో తొలిసారిగా జనరల్ డైనమిక్స్ కంపెనీ తయారుచేసింది. 12కుపై వేరి యంట్లు ఉన్నాయి. టోమాహాక్ క్షిపణి బరువు 1,300 కిలోలు. బూస్టర్‌తో కలిపి రూ.1,600 కిలోలు. పొడవు 5.56 మీటర్లు గంటకు 920 కిలోమీటర్లకుపైగా వేగంతో ప్రయాణించి 2,500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాన్ని ఛేదించగలదు.

### మాట వినకపోతే మళ్లీ దాడులు: ట్రంప్

వాషింగ్టన్: ఇరాన్‌లో కీలకమైన అణు కేంద్రాలను పూర్తిగా ధ్వంసం చేశామని, శిథిలా లుగా మార్చేశామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. మూడు అణు కేంద్రాలపై అమెరికా సైన్యం దాడులు చేసిన అనంతరం శనివారం రాత్రి ట్రంప్ వైస్‌హౌస్‌లో మాట్లాడారు. అమెరికాపై ప్రతీకార దాడులకు దిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఇరాన్‌ను హెచ్చరించారు. శాంతి కావాలో, యుద్ధం కావాలో తేల్చుకోవాలని ఆ దేశానికి సూచించారు. భీకర స్థాయి దాడులతో ఇరాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పే శక్తి అమెరికాకు మాత్రమే ఉందన్నారు. పశ్చిమాసియాలో ఇరాన్ ఒక దుష్టశక్తిగా మారిందని, ఇతర దేశాలకు ప్రమాదకరంగా పరిణమించిందని మండిపడ్డారు. మాట వినకపోతే ఇకపై జరగబోయే దాడులు మరింత భయాన కంగా ఉంటాయని ఇరాన్‌కు తేల్చిచెప్పారు.

### ట్రంప్ నిర్ణయం అద్భుతం: నెతన్యాహూ

జెరూసలేం: ఇరాన్ అణు కేంద్రాలపై అమె రికా దాడి చేయడం పట్ల ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెత న్యాహు హర్షం వ్యక్తంచేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అద్భుతమైన నిర్ణయం తీసుకున్నారని ప్రశంసించారు. శాంతి కోసమే ఇరాన్‌పై బలప్రయోగం చేపట్టాల్సి వచ్చిందన్నారు. ఈ దాడులతో పశ్చిమాసియాలో రాబోయే రోజుల్లో శాంతి, సౌభాగ్యం, స్థిరత్వం, భద్రత చేకూరుతాయని స్పష్టంచేశారు. నెతన్యాహు ఆదివారం మీడియాతో మాట్లాడారు. చరిత్రను మలుపు తిప్పే నిర్ణయం తీసుకుందని అమెరికాను కొనియాడారు. ప్రపంచంలో ఏ దేశం కూడా చేయలేని సాహసోపేత కార్యాన్ని అమెరికా చేసి చూపించిందని పేర్కొన్నారు. ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన ఆయుధాలతో ప్రాణాంతక శక్తిగా మారిన ఇరాన్‌కు బుద్ధి చెప్పిన గొప్ప నాయకుడిగా డొనాల్డ్ ట్రంప్‌ను చరిత్ర ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని ఉద్ఘాటించారు.

బాధ్యతారాహిత్యం

అమెరికాపై రష్యా ధ్వజం

మాస్కో/బీజింగ్: ఇరాన్‌లోని మూడు అణు స్థావరాలపై భారీ బాంబులతో అమెరికా జరిపిన దాడిని రష్యా తీవ్రంగా ఖండించింది. ఇప్పటికే అనేక సంక్షోభాలతో అట్టుకుతున్న పశ్చిమాసియాను మరింత ప్రమాదంలోకి నెట్టడమేనని పేర్కొంది. అమెరికా తన బాధ్యతారాహిత్యంతో అంతర్జాతీయ చట్టాలు, ఐరాస పీఠికను, తీర్మానాలను ఉల్లంఘించిందని మండిపడింది. 'ఒక సార్వభౌమ దేశంపై క్షిపణులు, బాంబులతో దాడులు చేయడం బాధ్యతారహిత చర్య. దీనిని సమర్థించుకునేందుకు ఎన్ని వాదనలు వినిపించినా సరే, ఇది అంతర్జాతీయ చట్టాలకు ఐరాస చార్టర్, భద్రతా మండలి తీర్మానాలను తీవ్రంగా ఉల్లంఘించడమే. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కలిగిన దేశం ఈ దాడులు చేయడం ఆందోళనకరం'అని అమెరికా పేరును ప్రస్తావించకుండా పేర్కొంది. ఇరాన్ అణు కేంద్రాలపై అమెరి కా బాంబు దాడులను చైనా సైతం తీవ్రంగా ఖండించింది. ఐరాస చార్టర్‌ను ఉల్లంఘించిన అమెరికా పశ్చిమాసియాలో ఉద్రిక్తత లను మరింత రాజేసిందని పేర్కొంది.

# ఆ 3 అణు కేంద్రాలు

**ఇరాన్‌లోని కీలకమైన మూడు అణు కేంద్రాలపై అమెరికా సైన్యం అనూహ్యంగా దాడులకు దిగిన నేపథ్యంలో వాటి గురించి క్లుప్తంగా...**

1.ఫోర్డో యురేనియం ఎన్‌రిచ్‌మెంట్ ప్లాంట్

టెహ్రాన్‌కు నైరుతి దిశలో 60 మైళ్ల దూరంలో పర్వతం అంతర్భాగంలో 90 మీటర్ల లోతున ఫోర్డో అణుశుద్ధి కేంద్రం ఏర్పాటు చేశారు. నతాంజ్ కంటే ఇది పరిమాణంలో చిన్నదే. వైమానిక దాడుల నుంచి రక్షణతోపాటు అణుపరీక్షల గురించి బాహ్య ప్రపంచానికి తెలియకూడదన్న ఉద్దేశంతో కొండ దిగువన దుర్భేద్యంగా నిర్మించారు. ఫోర్డోను ఇజ్రాయెల్‌తోపాటు పశ్చిమ దేశాలు లక్ష్యంగా చేసుకోవడానికి కారణం ఇది పటిష్ట స్థితిలో ఉండడంతోపాటు ఇక్కడ పెద్ద సంఖ్యలో అత్యాధునిక సెంట్రీఫ్యూజ్‌లను బిగించే సామర్థ్యం కలిగి ఉండడం. ఫోర్డోలో సైతం 60 శాతం శుద్ధి చేసిన యురేనిజం నిల్వలున్నాయి. ఈ అణుకేంద్రంపై అమెరికా సైన్యం బి-2 స్పిరిట్ స్టెల్త్ బాంబర్ ద్వారా 30,000 పౌండ్ల బరువైన బంకర్ బస్టర్ (జీబీయూ-57) బాంబును ప్రయోగించినట్లు సమాచారం. ఈ దాడి వల్ల ఫోర్డోకు ఏ మేరకు నష్టం వాటిల్లిందన్నది ఇంకా తెలియరాలేదు. పర్వత ప్రాంతం భారీగా దెబ్బతినడంతోపాటు రంగు మారినట్లు ఉపగ్రహ చిత్రాలను బట్టి తెలుస్తోంది. అమెరికా దాడి చేయడం తథ్యమన్న ముందస్తు అంచనాతో ఫోర్డో నుంచి యురేనియం, సెంట్రీఫ్యూజ్‌లు, కీలక పరికరాలను ఇరాన్ అధికారులు ఇప్పటికే సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు ప్రచారం సాగుతోంది. దీనిపై ఇరాన్ ఎలాంటి ప్రకటన చేయలేదు.

2. నతాంజ్ న్యూక్లియర్ ఫెసిలిటీ

ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కు ఆగ్నేయ దిశలో 135 మైళ్ల దూరంలో నతాంజ్ అణుకేంద్రం ఉంది. ఇరాన్‌కు ఇదే అత్యంత ముఖ్యమైన యురేనియం శుద్ధి, నిల్వ కేంద్రం. అణు కార్యక్రమంలో నతాంజ్‌దే కీలక పాత్ర. అమెరికా దాడుల కంటే ముందు ఇక్కడ 60 శాతం శుద్ధి చేసిన యురేనియం నిల్వచేశారు. అణు బాంబు తయారు చేయాలంటే 90 శాతం శుద్ధి చేసిన యురేనియం అవసరం. అంటే అణు బాంబు తయారీకి ఇరాన్ చాలా సమీపంలోకి వచ్చిందనే చెప్పొచ్చు. అమెరికా దాడుల కంటే ముందే ఇజ్రాయెల్ సైన్యం నతాంజ్‌పై దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో భూఉపరితలంపై ఉన్న మౌలిక సదుపాయాలు చాలావరకు ధ్వంసమయ్యాయి. భూఅంతర్భాగంలో ఉన్న పటిష్ట స్థితిలో సదుపాయాలకు పెద్దగా నష్టం వాటిల్లలేదు. కానీ, అమెరికా దాడుల్లో నతాంజ్‌లోని సెంట్రీఫ్యూజ్‌లు, ఇతర పరికరాలు చాలావరకు నామారూపాల్లేకుండా పోయినట్లు తెలుస్తోంది. నతాంజ్‌పై గతంలోనూ పలుమార్లు దాడులు జరిగాయి. అవి సఫలం కాలేదు. నతాంజ్‌కు సమీపంలోని పికాక్స్ అనే పర్వతం కింద మరో భారీ అణుకేంద్రాన్ని నిర్మించడానికి ఇరాన్ ప్రభుత్వం చర్యలు ప్రారంభించినట్లు గతంలో వార్తలొచ్చాయి.

3. ఇస్ఫహాన్ న్యూక్లియర్ టెక్నాలజీ సెంటర్

టెహ్రాన్‌కు ఆగ్నేయ దిశలో 215 మైళ్ల దూరంలోని ఇస్ఫహాన్ న్యూక్లియర్ టెక్నాలజీ సెంటర్‌లో యురేనియం కన్వర్షన్ సదుపాయాలు, ల్యాబ్‌లు, చైనా తయారీ రియాక్టర్లు ఉన్నాయి. ఇక్కడ వేలాది మంది అణు శాస్త్రవేత్తలు పని చేస్తుంటారు. ఇటీవల ఇజ్రాయెల్ సైన్యం ఇస్ఫహాన్ అణుకేంద్రంపై దాడికి దిగడంతో కొన్ని భవనాలు దెబ్బతిన్నాయి. కానీ, అమెరికా దాడిలో భారీ నష్టమే వాటిల్లినట్లు తెలుస్తోంది. అమెరికా దాడుల్లో ఇస్ఫహాన్‌లో రేడియేషన్ లీకేజీ అయినట్లు ఎలాంటి సమాచారం రాలేదని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ(ఐఏఈఏ) ప్రకటించింది.

ఇరాన్‌లోని మరికొన్ని అణు కేంద్రాలు (ఇక్కడ దాడులు జరగలేదు)

బుషెహర్ న్యూక్లియర్ పవర్ ప్లాంట్

ఇరాన్‌లో ఇదొక్కటే కమర్షియల్ అటామిక్ రియాక్టర్. పర్షియన్ గల్ఫ్‌లో ఏర్పాటు చేశారు. రష్యా సరఫరా చేస్తున్న యురేనియంతో ఇక్కడ అణ్వస్త్ర తయారీ పరిశోధనలు జరుగుతుంటాయి.

అరాక్ హెవీ వాటర్ రియాక్టర్

పెవన్స్-గ్రేడ్ ప్లుటోనియం ఉత్పత్తి చేయడానికి అరాక్ హెవీ వాటర్ రియాక్టర్ నెలకొల్పారు. 2015లో ఈ కేంద్రాన్ని పాక్షికంగా ఆధునీకరించారు.

టెహ్రాన్ రీసెర్చ్ రియాక్టర్

'శాంతి కోసం అణుశక్తి' అనే కార్యక్రమంలో భాగంగా 1967లో అమెరికా సరఫరా చేసిన టెక్నాలజీ, పరికరాలతో టెహ్రాన్ రీసెర్చ్ రియాక్టర్ ఏర్పాటు చేశారు. ఇక్కడ తక్కువ శుద్ధి చేసిన యురేనియంతో అణు పరిశోధనలు జరుగుతున్నాయి